


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 142 | 15-08-2026 శనివారం | ఎడిటర్ : పిట్లల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00

TELANGANA RISING
CURE - PURE - RARE

## నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు

# అన్యాయం

### అదే విషయం చెప్పాను తప్ప ఎవ్వరినీ నొప్పించలే

### మరోమారు స్పష్టం చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్



కాంగ్రెస్‌లో బయట నుంచి వచ్చిన నాయకుల పెత్తనం ఎక్కువైందని మాత్రమే తాను చెప్పానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. నిన్న చేసిన ఈ వ్యాఖ్యలపై మరోసారి మీడియాకు ఆయన క్లారిటీ ఇచ్చారు. శుక్రవారం యాదాద్రి జిల్లాలోని చౌటుప్పల్ సీతారామచంద్రస్వామి ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాజ్‌గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

2






తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ముగిసింది. రాష్ట్ర సచివాలయంలో మూడు గంటలపాటు జరిగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత ఏడాది కంటే ఘనంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. క్యూర్ పరిధిలోని ఆటోలను ఈవీలుగా మార్చేందుకు ప్రత్యేక పథకం అమలు చేయనున్నారు. సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎంపీ రఘురామిరెడ్డితో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

## 'ఇన్వెస్ట్ తెలంగాణ'

# థీమ్‌తో గ్లోబల్ సమ్మిట్..

స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి

క్యూర్ పరిధిలోని ఆటోలను ఈవీలుగా మార్చేందుకు ప్రత్యేక పథకం

డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్

సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం

2లో

## నేరాల స్వరూపం

# మారుతోంది

### సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో అవేర్‌నెస్

### రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్‌కు అవగాహన

### డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడి



నేరాల స్వరూపం ఎప్పటికప్పుడు మారుతోందని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. సైబర్ నేరాల బారినపడుతున్న వారిలో రిటైర్డ్ ఉద్యోగులే ఎక్కువగా ఉంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సురక్ష కా తిరంగా సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమంలో డీజీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

2



### కరూరు తొక్కిసలాట

## బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు

### హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టు స్టే విధింపు

కరూర్ తొక్కిసలాటలో మృతుల కుటుంబసభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడాన్ని రద్దు చేస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టు తాజాగా స్టే విధించింది.

2



## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

## సిఎం కనుసన్నల్లో

# నిషేధిత జాబితా

### బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ విమర్శ

హైదరాబాద్,



తెలంగాణలోని పలువురు ఐఏఎస్ అధికారులపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో భాగంగా కొంతమంది ఐఏఎస్ ఆఫీసర్లు ఉద్దేశపూర్వకంగా భూములను నిషేధిత జాబితాలో పెడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి నుంచి లేదా అయనకు సంబంధించిన వారి నుంచి క్లారిఫికేషన్ వచ్చిన తరువాత వాటిని క్లియర్ చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇది నేరుగా సీఎం కనుసన్నల్లోనే జరుగుతోందని ఆరోపణలు గుప్పించారు. భూముల విలువ ఎక్కువగా ఉన్నచోట ఈ తరహా దందా నడుస్తోందని ఎంపీ వ్యాఖ్యానించారు. ఇది కేవలం బాధితుల నుంచి డబ్బులు వసూలు చేయడంలో భాగమే అని అన్నారు. బాధితులు కాళ్లు అరిగేలా కలెక్టర్ కార్యాలయాలు, సబ్ రిజిస్టార్ ఆఫీస్‌ల చుట్టూ తిరుగుతున్నారని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

2




## జనగణన-2027'పై కేంద్ర హోంశాఖ కీలక నోటిఫికేషన్

దేశవ్యాప్తంగా చేపట్టనున్న 'జనగణన-2027'పై కేంద్ర హోంశాఖ కీలక నోటిఫికేషన్ విడుదల చేసింది. స్వాతంత్ర్యం అనంతరం తొలిసారిగా సమగ్ర కుల గణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది.

## స్మార్ట్ రేషన్ కార్డులపై మోడీ

# ఫోటో పెట్టాలి

తెలంగాణ ప్రభుత్వం జారీ చేసే స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ ఫొటో లేకపోవడంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఫొటో కచ్చితంగా పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. కేంద్రం తన వాటా కింద ఇచ్చే బియ్యానికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం లేదని రఘునందన్ రావు ఆక్షేపించారు. కేంద్రమే అధిక మొత్తంలో బియ్యం వాటా ఇస్తోందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోలు కేంద్రం ఇస్తున్నవేనని ఎంపీ పేర్కొన్నారు. ఒక్క కిలో బియ్యం ఇస్తూ కార్డుపై ముగ్గురు కాంగ్రెస్ నేతల ఫొటోలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. రేషన్ కార్డులు ఇవ్వడాన్ని రఘునందన్ రావు ఆక్షేపించారు.



2

# దేశ విభజనతో ఎన్నో జీవితాలు చిన్నాభిన్నం

### పార్టిషన్ హరర్స్ రిమెంబరెన్స్ డే'పై మోడీ

న్యూఢిల్లీ,

:దేశ విభజన ఎన్నో జీవితాలను చిన్నాభిన్నం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఆ విభజన కారణంగా నష్టపోయిన బాధితుల ధైర్యాన్ని ప్రధాని కొనియాడారు. ప్రతి ఏటా స్వాతంత్ర్య దినోత్సవానికి



ముందు రోజున భారత ప్రభుత్వం 'పార్టిషన్ హరర్స్ రిమెంబరెన్స్ డే'ను నిర్వహిస్తోంది. దేశ విభజన, సామూహిక వలసల అనంతరం జరిగిన అల్లర్లలో ప్రాణాలు కోల్పోయిన వారికి గుర్తుగా 2021 నుంచి కేంద్రం దీనిని పాటిస్తోంది. ఈ విభజన ఎన్నో జీవితాలను చిన్నాభిన్నం చేసింది. ఎన్నో కుటుంబాలు చెల్లాచెదురయ్యాయి. నాడు విభజన గాయాల బాధితులు ప్రియమైన వారిని కోల్పోయారు.



2

# ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

### ట్యాంపరింగ్‌కు అవకాశం లేకుండా ఏర్పాటు

### నేడు సంగారెడ్డిలో సిఎం చేతుల మీదుగా విడుదల

# 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో గ్లోబల్ సమ్మిట్..

### స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి

### క్యూర్ పరిధిలోని ఆటోలను ఈవీలుగా మార్చేందుకు ప్రత్యేక పథకం

### డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్

### సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి



తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ముగిసింది. రాష్ట్ర సచివాలయంలో మూడు గంటలపాటు జరిగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత ఏడాది కంటే ఘనంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. క్యూర్ పరిధిలోని ఆటోలను ఈవీలుగా మార్చేందుకు ప్రత్యేక పథకం అమలు చేయనున్నారు. సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎంపీ రఘురామిరెడ్డితో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దీనికి సంబంధించి అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. గతంలో రాష్ట్రంలో 2.81కోట్ల మంది రేషన్‌కార్డు లబ్ధిదారులుండగా.. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా 62 లక్షల రేషన్ కార్డులను జారీ చేసిందని తెలిపారు. దీంతో ఆ సంఖ్య 3.42 కోట్లకు చేరిందన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో సబ్ కమిటీతో పాటు సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు చెప్పారు. గత ఏడాది తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించినట్లే.. ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో సదస్సు నిర్వహణకు ఆమోదం తెలిపిందన్నారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ ప్లాన్ ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. ప్రధానంగా రాష్ట్రంలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మా రంగాల్లో పరిశ్రమలు, పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈసారి సదస్సు జరుగుతుందన్నారు. వివిధ రంగాల్లో ఇప్పటికే తెలంగాణ స్టార్టప్‌లు, పరిశ్రమలు సాధించిన విజయాలు.. వివిధ రంగాల కొత్త ఆవిష్కరణలకు సంబంధించి ఎగ్జిబిషన్, స్టాళ్లను ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి చెప్పారు.

## నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం

### అదే విషయం చెప్పాను తప్ప ఎవ్వరినీ నొప్పించలే

### మరోమారు స్పష్టం చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్

యాదాద్రి, అక్షరకలం ప్రతినిధి

కాంగ్రెస్‌లో బయట నుంచి వచ్చిన నాయకుల పెత్తనం ఎక్కువైందని మాత్రమే తాను చెప్పానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. నిన్న చేసిన ఈ వ్యాఖ్యలపై మరోసారి మీడియాకు ఆయన క్లారిటీ ఇచ్చారు. శుక్రవారం యాదాద్రి జిల్లాలోని చౌటుప్పల్ సీతారామచంద్రస్వామి ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాజ్‌గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌లోనే ఉంటానని స్పష్టం చేశారు. తానెక్కడా కాంగ్రెస్ నాయకులను విమర్శించలేదని, విమర్శించనని రాజ్‌గోపాల్ రెడ్డి తేల్చిచెప్పారు. నిజమైన కాంగ్రెస్ నాయకులను అణిచివేస్తున్నారనే విషయాన్ని తాను గుర్తు చేశానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో భాగంగా ఉద్యమకారులకు గుర్తింపు ఉండాలని సూచించారు. సీమాంధ్ర పాలకులు, సీమాంధ్ర మీడియా చెప్పుచేతల్లో తెలంగాణ కాంగ్రెస్, ప్రభుత్వం నడపవద్దని కోరారు. ప్రజాపాలన అంటే పేదల కోసం పని చేయాలని సూచించారు. పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లకు సీమాంధ్ర నాయకుల కోసం కాదని తెలిపారు. తెలంగాణ ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని ప్రస్తావించారు. తెలంగాణ అభివృద్ధి కూడా కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

## నేరాల స్వరూపం మారుతోంది

### సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో అవేర్‌నెస్

### రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్‌కు అవగాహన

### డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

నేరాల స్వరూపం ఎప్పటికప్పుడు మారుతోందని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. సైబర్ నేరాల బారినపడుతున్న వారిలో రిటైర్డ్ ఉద్యోగులే ఎక్కువగా ఉంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సురక్ష కా తిరంగా సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమంలో డీజీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సురక్ష కా తిరంగా కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్‌ను భాగస్వామ్యం చేస్తూ అవగాహన కల్పిస్తున్నామని డీజీపీ తెలిపారు. కొన్నేళ్ల క్రితం వరకు ఫిజికల్ దోపిడీలు జరిగేవని.. కానీ ఇప్పుడు నార్కోటిక్, సైబర్ నేరాలు పెరిగాయని వెల్లడించారు. నార్కోటిక్స్ బారినపడి విద్యార్థులు, యువకులు తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. సైబర్ నేరాల బారినపడుతున్న వారు.. ఫిర్యాదు చేయడానికి కూడా వెనకాడుతున్నారని చెప్పుకొచ్చారు. సైబర్ నేరాల బారినపడుతున్న వారు.. ఎవరు ఏం అనుకుంటారోనని బయటకు కూడా చెప్పుకోవడం లేదని డీజీపీ అన్నారు. తాము 40 రకాల సైబర్ నేరాలను గుర్తించామని తెలిపారు. ఇందులో ఎక్కువగా ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ ఉంటున్నాయని వివరించారు. తాము ఎంత అడ్డుకట్ట వేస్తున్నా.. సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ కొత్తగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

## కరూరు తొక్కిసలాట బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు

### హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టు స్టే విధింపు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

కరూర్ తొక్కిసలాటలో మృతుల కుటుంబసభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడాన్ని రద్దు చేస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టు తాజాగా స్టే విధించింది. దీంతో, తమిళనాడు సీఎం విజయ్‌కు స్వల్ప ఊరట లభించినట్లయ్యింది. ఈ కేసులో జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ కే వినోద్‌లతో కూడిన ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. బాధితులకు నగదు రూపంలో సాయం చేస్తే అభ్యంతరం చెప్పే వారా? అని పిటిషనర్లను ప్రశ్నించింది. కుటుంబంలోని సంపాదన పరుడైన ఒకే ఒక వ్యక్తి మరణిస్తే కుటుంబసభ్యుల్లో ఎవరోకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడానికి అభ్యంతరం చెబుతారా? ప్రభుత్వ విధానాన్ని ప్రశ్నించేందుకు మీరెవరు? అని ప్రశ్నించింది. గతేడాది టీవీకే ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో తొక్కిసలాటలో పలువురు మరణించిన విషయం తెలిసిందే. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన టీవీకే అధినేత విజయ్ మృతుల కుటుంబసభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తూ జీవో జారీ చేశారు. అయితే, ఈ జీవోను జులై 27న హైకోర్టు కొట్టేసింది. ఆర్టికల్ 14, 15ను ప్రభుత్వ జీవో ఉల్లంఘిస్తోందని అభిప్రాయపడింది. ప్రతి ప్రభుత్వ విభాగంలో కారుణ్య నియామకాలు ఆశిస్తున్న వారు ఎందరో ఉంటారని ఈ సందర్భంగా హైకోర్టు అభిప్రాయపడింది. వారి అవసరాలను పక్కన పెట్టి కరూర్ తొక్కిసలాట బాధితులకు ప్రభుత్వ ఉద్యోగాలు ముందుగా ఇవ్వడం సబబు కాదని పేర్కొంది. ఆర్టికల్ 162 ప్రకారం ఈ జీఓ జారీ చేశామన్న ప్రభుత్వ వాదనను సైతం కోర్టు తోసిపుచ్చింది. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా అధికారాలు వినియోగించాలని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. అగ్నిప్రమాదాలు, రోడ్డు ప్రమాదాల్లో ప్రభుత్వ తప్పిదాలు ఉండే అవకాశం ఉన్నప్పటికీ బాధితులకు కారుణ్య నియామకం కింద ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వని విషయాన్ని కోర్టు ఈ సందర్భంగా ప్రస్తావించింది. ఈ కేసులో కారుణ్య నియామకాలకు అనుమతిస్తే ఒక ప్రమాదకరమైన ఒరవడికి నాంది పలికినట్టు అవుతుందని హైకోర్టు అప్పట్లో పేర్కొంది.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

న్యూఢిల్లీ,

భారత్‌లో బంగారం ధరలు నేడు మరోసారి తగ్గాయి. అంతర్జాతీయ అనిశ్చితులకు తోడు ఇన్వెస్టర్లు ప్రాఫిట్ బుకింగ్‌కు దిగడంతో నేడు భారత్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.710 మేర తగ్గింది. గురువారం కూడా పసిడి ధర రూ.1,260 మేర తగ్గిన విషయం తెలిసిందే. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు (ఆగస్టు 14) ఉదయం 10.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,52,890గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర నిన్నటితో పోలిస్తే రూ.650ల మేర తగ్గి రూ.1,40,150కు చేరుకుంది. 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,14,670 వద్ద కొనసాగుతోంది.

## జనగణన-2027'పై కేంద్ర హోంశాఖ కీలక నోటిఫికేషన్

న్యూఢిల్లీ,

దేశవ్యాప్తంగా చేపట్టనున్న 'జనగణన-2027'పై కేంద్ర హోంశాఖ కీలక నోటిఫికేషన్ విడుదల చేసింది. స్వాతంత్ర్యం అనంతరం తొలిసారిగా సమగ్ర కుల గణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. జనగణనలో పౌరులను అడిగే 40 ప్రశ్నలతో కూడిన జాబితాను రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నోటిఫై చేసింది. జనగణన ప్రశ్నావళిలోని 10వ ప్రశ్నగా ఎస్సీ, ఎస్టీ, కులానికి సంబంధించిన వివరాలను నమోదు చేసేందుకు ప్రత్యేక అవకాశం కల్పించారు. దేశంలోనే తొలిసారిగా యాప్‌లు, డిజిటల్ సాధనాల ద్వారా జనాభా లెక్కల సేకరణ చేపట్టనున్నారు. 15 రోజుల పాటు స్వయంగా వివరాలను నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించనున్నారు. రూ.11,718.24 కోట్ల అంచనా వ్యయంతో జనగణన-2027ను రెండు దశల్లో నిర్వహించనున్నారు. తొలి దశలో 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య గృహాల నమోదు, వసతులకు సంబంధించిన వివరాల సేకరణ చేపట్టనున్నారు. రెండో దశలో 2027 ఫిబ్రవరిలో జనాభా, విద్య, ఉపాధి, కులానికి సంబంధించిన వివరాల సేకరణ పక్రియను పూర్తి చేయనున్నారు. జనగణనలో పౌరులు అందించే వ్యక్తిగత వివరాలకు చట్టపరమైన రక్షణ కల్పించారు. సెన్సస్ యాక్ట్, 1948లోని సెక్షన్ 15 ప్రకారం పౌరుల వ్యక్తిగత సమాచారానికి పూర్తి చట్టబద్ధ రహస్య రక్షణ ఉంటుంది.

## స్మార్ట్ రేషన్ కార్డులపై మోడీ ఫోటో పెట్టాలి

### అన్ని సరుకులను ప్రజలకు ఇవ్వాలి

### బిజెపి ఎంపి రఘునందన్ రావు డిమాండ్

న్యూఢిల్లీ, క్షరకలం ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం జారీ చేసే స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ ఫొటో లేకపోవడంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఫొటో కచ్చితంగా పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. కేంద్రం తన వాటా కింద ఇచ్చే బియ్యానికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం లేదని రఘునందన్ రావు ఆక్షేపించారు. కేంద్రమే అధిక మొత్తంలో బియ్యం వాటా ఇస్తోందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోలు కేంద్రం ఇస్తున్నవేనని ఎంపీ పేర్కొన్నారు. ఒక్క కిలో బియ్యం ఇస్తూ కార్డుపై ముగ్గురు కాంగ్రెస్ నేతల ఫొటోలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలతో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వడాన్ని రఘునందన్ రావు ఆక్షేపించారు. మోదీ ఫొటో లేకపోవడంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 1.06 కోట్ల రేషన్ కార్డుల పంపిణీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సుమారు 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, కొత్తగా ఎన్ని ఇస్తున్నారో ప్రభుత్వం వెల్లడించాలన్నారు. రేషన్ కార్డుల ముద్రణ ఖర్చులు, టెండర్ల వివరాలు బయటపెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎంపీ డిమాండ్ చేశారు. కార్డుల ముద్రణ కాంట్రాక్ట్ ఎవరికి ఇచ్చారు, ఎన్ని కోట్లు ఖర్చు చేస్తున్నారనే వివరాలను వెల్లడించాలన్నారు. అదేవిధంగా, రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని, వారికి గౌరవ వేతనం చెల్లించాలని పేర్కొన్నారు. పెంచిన రేషన్ డీలర్ల కమిషన్‌ను వెంటనే ఇవ్వాలని, బియ్యంలో నూకలు ఎక్కువగా ఉన్నాయన్న ఫిర్యాదులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల ద్వారా తెలంగాణలోని పేదలకు మరిన్ని నిత్యావసర సరకులు అందించాలని సూచించారు. కర్ణాటక తరహాలో కందిపప్పు, నూనె, రాగులు, చక్కెర, గోధుమలు ఇవ్వాలని.. బియ్యం వద్దనుకునే వారికి ప్రత్యామ్నాయ ఆహార ధాన్యాలు అందించాలన్నారు. పేదల ఆహార భద్రతపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి చూపాలని అన్నారు. అలాగే, రేషన్ కార్డుల పంపిణీని పునఃపరిశీలించాలని, మోదీ ఫొటోతో కొత్త కార్డులు ముద్రించాలని ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు.

## ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

### ట్యాంపరింగ్‌కు అవకాశం లేకుండా ఏర్పాటు

### నేడు సంగారెడ్డిలో సిఎం చేతుల మీదుగా విడుదల

సంగారెడ్డి,

: ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత స్మార్ట్‌గా మారు తోంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత రేషన్ కార్డులను పంపిణీ చేస్తామంటూ ఊరిస్తూ వచ్చారు. సంగారెడ్డిలో శనివారం పంద్రాగస్ట్ పురస్కరించుకుని సిఎం రేవంత్ రెడ్డి స్మార్ట్ కార్డును పంపిణీ చేయనున్నారు. అదేరోజు రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కార్డులు అందచేయనున్నారు. సంగారెడ్డిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు. స్తాని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి దగ్గరుండి ఏర్పాట్లు పరిశీలించారు. 12 ఏళ్లకు పైగా జిరాక్స్ కాగితాలే లబ్దిదారులకు రేషన్ కార్డులుగా ఉపయోగపడుతూ వచ్చాయి. జిరాక్స్ కాగితాలు చినిగిపోతూ ఇబ్బంది పడుతున్న లబ్దిదారులు రేషన్‌కార్డులు ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం పంద్రాగస్టు రోజు నుంచి సరి కొత్త హంగులతో పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డులను అందించడానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ముద్రణ పూర్తి చేసు కున్న స్మార్ట్ రేషన్ కార్డులు సిద్ధంగా ఉంచారు. స్వాతంత్య దినోత్సవం రోజున సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారం భించిన వెంటనే లబ్దిదారులకు పంపిణీ చేసేందుకు పౌరసరఫరాల శాఖ అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. గతంలో దారిద్య రేఖకు దిగువ ఉన్నవారికి తెలుపు రంగు కార్డులు, ఎగువనున్నవారికి గులాబీ రంగు కార్డులు ఉండేవి. గులాబీ రంగు కార్డుదారులకు బియ్యం మినహా ఇతర సరుకులు పంపిణీ చేసేవారు. రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీకి పరిమితం కావడంతో గత ప్రభుత్వం గులాబీ కార్డులను రద్దు చేసింది.ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, ఆధునికంగా మార్చే దిశగా ఎలాంటి ట్యాంపరింగ్ చేయడానికి వీలులేని విధంగా ఏటీఎం, పాన్‌కార్డు మాదిరిగా డిజిటలైజేషన్, స్మార్ట్ టెక్నాలజీ ఆధారితంగా పంపిణీ చేసే పీవీసీ కార్డు, చిప్, బార్‌కోడ్, డిజిటల్ వెరిఫికేషన్ వంటి టెక్నాల జీతో స్మార్ట్ రేషన్‌కార్డులు ముద్రించారు. కార్డు స్కాన్ చేయడంతో అందులో ఉన్న కుటుంబ సభ్యులకు పూర్తి సమాచారం వస్తుంది. ఆధునిక భద్రతా ఫీచ ర్లను పొందుపరచి స్మార్డ్ కార్డులు లబ్దిదారులను ఆగస్టు 15 స్వాతంత్య దినోత్సవం రోజు నుంచి లబ్దిదా రులకు చేరనున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే రేషన్ సరుకులు బయోమెట్రిక్ ద్వారా రేషన్ దుకాణాల్లో ఎక్కడైనా సరుకులు పొందే అవకాశం ఉంది.

## "మాచర్ల పుల్లమ్మ కు,నివాళు లర్పించిన - సిపిఎం నేత మెరుగు సత్యనారాయణ "




అక్షర కలం/ సింగరేణి:

సింగరేణి: అణగారిన బతుకు లలో వెలుగులు నింపేందుకు ఉద్యమించిన ఎర్రజెండా సిపిఎం బలమైన సానుభూతిపరురాలు మాచర్ల పుల్లమ్మని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ కొనియాడారు. శుక్రవారం చీమలపాడు గ్రామంలో వృద్ధాప్య సమస్యలతో మరణించిన మాచర్ల పుల్లమ్మ మృతదేహం పై పార్టీ పతాకాన్ని ఉంచి నివాళు లర్పించారు. చీమలపాడు ప్రాంతంలో అణగారిన వర్గాల హక్కులకై కూలి పోడు రైతుల సమస్యలపై నిత్యం జరిగిన పోరాటంలో అని నిత్యం పార్టీకి ఎన్నింటి ఉండి సేవలు అందించిన పుల్లమ్మ కృషి మరువరానిదని పేర్కొన్నారు. అందులో భాగంగానే పార్టీ లో తమ కుటుంబాన్ని నిలబెట్టే దాంట్లో అవిరల కృషి చేశారని అందుకే పుల్లమ్మ జీవితం ధన్యమని,ఎందరో ఆదర్శమని నేటి మహిళా యువతీ యువకులు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ఎర్రజెండా బాటలో నడవాలని మీరు సత్యనారాయణ పిలుపునిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర, ప్రజానాట్యమండలి నాయకులు కరకపల్లి రాయమల్లు,మండల కార్యదర్శి వర్గ సభ్యులు అజ్మీర శోభన్ బాబు, మండల కమిటీ సభ్యులు చీమలపాడు శాఖ కార్యదర్శి యనమనగండ్ల రవిబాబు, రేలకాయలపల్లి శాఖ కార్యదర్శి రేమల్లె వీరస్వామి, రేల కాయల పల్లి చెరువు సొసైటీ అధ్యక్షులు ఎరిపోతు భద్రయ్య,పార్టీ సభ్యులు షేరు వెంకటేశ్వర్లు,ఎస్కే. చిన్న సైదులు, రాచర్ల రణధీర్, కుమారుడు మాచర్ల రమేష్, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## డిసెంబర్ నాటికి వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలి.--- - జిల్లా కలెక్టర్ అంకిత్.

అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-



ఇల్లందు పట్టణంలో జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం విస్తృతంగా క్షేత్రస్థాయి పరిశీలనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.37.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు, ఇల్లందు చెరువులో నీటి నిల్వలు, సుందిమళ్ల టీజీడబ్ల్యూఆర్ఎస్ పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు అందుతున్న విద్య, వసతి, భోజనం, మౌలిక వసతులను పరిశీలించారు. సంబంధిత అధికారులతో ఆయా అంశాలపై సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఇల్లందు పట్టణంలో రూ.37.50 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, ప్రస్తుతం కొనసాగుతున్న పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి నిర్మాణ మ్యాప్‌ను పరిశీలిస్తూ ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ విభాగాలు, ఐసీయూ, ఎమర్జెన్సీ విభాగం, వార్డులు, వెయిటింగ్ హాల్, మరుగుదొడ్లు తదితర సదుపాయాల ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాలను సౌకర్యవంతంగా, ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. నూతన వంద పడకల ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఇల్లందు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# పార్లమెంట్‌ను అపవిత్రం చేశారు !

తిలా పాపం తలా పిడికెడు అన్నట్లుగా.....పార్లమెంటు సమావేశాలు మట్టి కరవడానికి అందరూ బాధ్యులే. 19 రోజుల పాటు ఎవరికి వారే అన్నట్లుగా వ్యవహరించి ఎన్నుకున్న ప్రజలను అవామానానికి గురి చేశారు. ప్రజలు ఎంతో నమ్మకంతో వీరిని ఎన్నుకుని పంపితే చట్టసభలను చట్టుబండలు చేస్తున్నారు. సమస్యలను చర్చించకుండా..వ్యక్తిగత ఎజెండాలతో భ్రష్టు పట్టించారు. ఇలాంటి నేతలు ప్రజల సమస్యలు పరిష్కరిస్తా రని, వారి ఆశలను పరిశీలిస్తారని అనుకోవడం బుద్దితక్కువ తప్ప మరోటి కాదు. చట్టసభల్లో సమస్యలు చర్చించాలి. సమస్యలకు సమాధానాలు రాబట్టాలి. చట్టాలను చేయాలి. కానీ ఇవేవీ జరగకుండా విపక్షాలు అడ్డుకుంటే..అధికార పక్షం చోద్యం చూసింది. దొందూ దొందే అన్నచందంగా సమావేశాలు సాగకుండా 19 రోజుల పాటు నానా రభస సృష్టించారు. చివరి రోజు గురువారం కూడా సభలు సజావుగా సాగక పోవడంతో ఉభయ సభలను నిరవధికంగా వాయిదా వేశారు. మొత్తంగా ఈ 19 రోజులు ప్రతిపక్ష సభ్యుల ఆందోళనల మధ్య ఎటువంటి కార్యకలాపాలు జరగకుండానే వాయిదాపడ్డాయి. దీంతో పార్లమెంటు సమావేశాలు మొదలైన జులై 20 నుంచి ఇప్పటిదాకా 19 రోజులు సభా కార్యకలాపాలు తుడిచిపెట్టుకుపోయాయి. అధికార, ప్రతిపక్షాలు పట్టు వీడకపోవడంతో ఆఖరి రోజూ సజావుగా సాగలేదు. విద్యార్థుల ఆందోళనపై చర్చకు సిద్ధమని బుధవారం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సవాల్ విసిరారు.

చర్చకు ప్రతిపక్షం అంగీకరిస్తే పార్లమెంటు సమావేశా లను పొడిగించడానికీ సిద్ధమని కేంద్రం తెలిపింది. అయితే ఆయన లెక్చర్ వినడానికి సిద్ధంగా లేమని ప్రతిపక్షం ఆ సవాల్‌ను తోసిపుచ్చింది. బుధవారం ఉదయం 11గంటలకు లోక్‌సభ సమావేశం కాగానే ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి వచ్చి నినాదాలు చేశారు. చర్చను ప్రారంభిద్దామని మంత్రి కిరణ్ రిజిజు ప్రతిపాదించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో సభ నిరవధికంగా వాయిదా పడింది. ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉంటే ప్రతిపక్షం పారిపోవడం తొలిసారిగా చూస్తున్నా' అని పార్లమెంటరీ వ్యవహారా మంత్రి కిరణ్ రిజిజు వ్యాఖ్యానించారు. నిజయోకవర్గ సమస్యలను ఎలాగూ ప ట్టించుకోవడం లేదు. అలాగే దేశ సమస్యలపైనా బాధ్యత లేదు. ప్రతిపక్షం బలంగా గళం వినిపిస్తేనే ప్రభుత్వాలు తలవంచుతాయి. ఆందోళన చేయడం కూడా ఓ రకమైన నిరసన అని చెప్పుకుని తప్పించుకోవడం మినహా విపక్షం చేసిందేమీ లేదు. పార్లమెంట్ లోపాలా, బయటా ధర్నాలు చేయడం మినహా సాధించిందేమీ లేదు. దీనికోసం ప్రజలు ఎంపిలను ఎన్నుకోలేదు. విద్యార్థుల ఆందోళనలపై ప్రభుత్వం చర్చకు సిద్ధమని చెప్పడం.. అమిత్ షా ప్రతిష్ఠ అనే గాలి బుడగ పేలిపోయాక దానిలో గాలిని నింపడానికి చేసిన చివరి ప్రయత్నంగా రాహుల్ అభివర్ణించారు. అసలు తమపై పెలెట్ గన్‌లతో కాల్పులు జరపడానికి ఎవరు ఆదేశించారో తెలుసుకోవాలని యువత కోరుకుంటున్నారని రాహుల్ పట్టుపడుతూ వచ్చారు. అమిత్ షా ఉపన్యాసం వినడానికి సిద్ధంగా లేమని తేల్చి చెప్పారు. విద్యార్థుల ఆందోళనలు, వాటికి సంబంధించిన అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నానని అమిత్ షా తెలిపారు. ప్రతిపక్షాలు చర్చను కోరుతూ లోక్‌సభ స్పీకరుకు లేఖ ఇవ్వాలని, వారు అడిగే అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. మొత్తం చర్చలో తాను పాల్గొంటానని తేల్చి చెప్పారు. చర్చ నుంచి తాను పారిపోతున్నా నన్న ప్రతిపక్షాల ఆరోపణలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన స్పీకర్‌కు లేఖ రాశారు. ప్రతిపక్షాలతో సంప్రదించి విద్యార్థుల ఆందోళనలపై చర్చ చేపట్టాలని కోరారు. కానీ విపక్షం చర్చకు సిద్దంగా లేదని తేలిపోయింది. కేవలం బలప్రదర్శన వేదికగా వర్షాకాల సమావేశాలు నిలిచాయి. విపక్షాలు బంలగా ఉన్నాయని చాటి చెప్పడానికి ప్రయత్నించారు. ప్రధానంగా విదేశీ విరాళాల సవరణ బిల్లును అడ్డుకోవడం కోసం చేసిన ప్రయత్నం ఫలించింది. ప్రజలు ఇప్పుడు ఆలోచించాల్సిన సమయం వచ్చింది. ఉభయ సభలు ఈ వర్షాకాల సమావేశాల్లో సజావుగా జరగకూడదన్న విపక్షం ఎజెండా విజయం సాధించింది. పార్లమెంటులో



విపక్షాల నినాదాలు, పోడియంలోకి దూసుకుని రావడం, స్పీకర్ ఓంబిర్లా వారించడం నిత్యకృత్యంగా మారాయి. దీంతో సమావేశాలను విపక్ష పార్టీలు కావాలనే స్తంభింపచేసాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే అధికార పార్టీ సభ్యులు కూడా ఈ సమావేశాల్లో మకరద్వారం వద్ద ప్రతిపక్షాలను నిలదీస్తూ 'రాహుల్ గాంధీ జవాబ్ దో..' అని నినాదాలు చేశారు. అయితే ఇవేవీ ప్రజలకు ఉపయోగపడే వ్యవహారాలు కావు. అటు అధికార పార్టీ, ఇటు విపక్ష పార్టీలు రెండూ బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయనడంలో ఎలాంటి సంకోచం అవసరం లేదు. నినాదాలు చేస్తున్న పాలక, ప్రతిపక్ష సభ్యుల తీరును ప్రజలు గమనించారు. ఎవరేంటో తెలుసుకుంటున్నారు. వీరితీరుపైనా జెన్‌జీలు దృష్టి సారించాలి. బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న నాయకులను కనిపెట్టాలి. లేకుంటే పార్లమెంట్ సమావేశాలకు అర్థం లేకుండా పోతుంది. ఇలా 19 రోజులు సభలను వృధా చేసినందుకు నేతల జీతభత్యాలను కట్ చేయాలి. వారికి తగిన ఫైన్ వేయాలి. అప్పుడే నేతల్లో జవాబుదారీతనం వస్తుంది.

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 7వ వార్డులో పారిశుద్ధ్య పనులు

**గద్వాల్ అక్షర కలం ప్రతినిధి**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గద్వాల పట్టణంలోని 7వ వార్డు దౌదరిపల్లిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. రేపు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరగనున్న నేపథ్యంలో ఇందిరమ్మ కాలనీ అంగన్వాడీ పాఠశాల పరిసర ప్రాంతంలో పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. స్థానిక కౌన్సిలర్ టిఎన్ఆర్ జగదీశ్ ప్రత్యేక చొరవ తీసుకుని అంగన్వాడీ పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా సంబంధిత సిబ్బందితో శుభ్రత పనులు చేయించారు. పాఠశాల పరిసరాల్లో చిన్నారులకు, స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. అదేవిధంగా సాయి హోమ్స్ కాలనీలో డ్రైనేజీ నీరు సక్రమంగా వెళ్లకుండా అడ్డుగా ఉన్న చెట్లు, కొమ్మలు మరియు ఇతర అవరోధాలను తొలగించేందుకు కౌన్సిలర్ టిఎన్ఆర్ జగదీశ్



చర్యలు తీసుకున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ చైర్మన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు దృష్టికి తీసుకెళ్లి, వారి సహకారంతో జేజడీ ద్వారా కాలనీ పరిసర ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రం చేయించారు. డ్రైనేజీ నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న చెట్లు, చెత్తాచెదారం తొలగించడంతో వర్షపు నీరు, మురుగునీరు సక్రమంగా వెళ్లేందుకు మార్గం సుగమమైంది. దీంతో కాలనీ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ తమ సమస్యలను కౌన్సిలర్ టిఎన్ఆర్ జగదీశ్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించేందుకు కౌన్సిలర్ చేస్తున్న కృషిని వారు అభినందించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వార్డులో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమాలు ప్రజల్లో సానుకూల స్పందనను తీసుకొచ్చాయి. భవిష్యత్తులో కూడా వార్డులో పారిశుద్ధ్యం, డ్రైనేజీ, వీధి దీపాలు, రోడ్లు తదితర మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని కౌన్సిలర్ టిఎన్ఆర్ జగదీశ్ తెలిపారు.

## జిల్లాలో రెండు నెలల విస్తృతంగా హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన ప్రచారం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్**

**ఎన్ఏసిఓ స్వీయ ప్రమాద క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14:**

జిల్లాలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై ప్రజల్లో విస్తృతంగా అవగాహన పెంచేందుకు రెండు నెలల సమాచార విద్య, ప్రచార (ఐఇసి) కార్యక్రమం అధికారికంగా ప్రారంభమైందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శు



క్రవారం నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (ఎన్ఏసిఓ) అభివృద్ధి చేసిన స్వీయ-ప్రమాద అంచనా క్యూఆర్ కోడ్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ, ఈ ప్రధాన ప్రజారోగ్య కార్యక్రమం ఆగస్టు 12 నుండి అక్టోబర్ 12, 2026 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలతో పాటు ఇంటింటి ప్రచారం చేపట్టడం జరుగుతుందన్నారు. హెచ్ఐవి వ్యాప్తిని నివారించడంలో స్వీయ-ప్రమాద అవగాహన చాలా ముఖ్యమని తెలిపారు. ప్రజలకు గరిష్ట ప్రాప్యత కోసం జిల్లా వ్యాప్తంగా అన్ని బహిరంగ ప్రదేశాల్లో ఎన్ఏసిఓ అభివృద్ధి చేసిన ఈ క్యూఆర్ కోడ్ లను తప్పనిసరిగా ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. హెచ్ఐవి, ఎయిడ్స్ కు సంబంధించి గోప్యమైన కౌన్సెలింగ్, సందేహాల నివృత్తి కోసం జాతీయ టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ 1097 గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, ఈ సేవ 14 భాషల్లో అందుబాటులో ఉందని తెలిపారు. ఈ ప్రచారానికి అంతటా డిజిటల్ సాధనాలు, హెల్ప్‌లైన్ సేవలను చురుకుగా వినియోగించుకోవాలని, అదేవిధంగా సమీపంలోని ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్ (ఐసిటిసి) లలో పరీక్షలు చేయించుకోవాలని ప్రజలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, దిశ సిపిఎం నీలిమ, సిఎస్ఓ రాజేష్, డిఎండిఓ సంతోష్, టిఐ స్నేహ, పిఎం పవన్, డిపిఓ ఎన్హెచ్ఎం ప్రశాంతి, ఎల్డబ్ల్యూఎస్ సూపర్వైజర్ శ్రీకాంత్, డిపిసి టిబి సురేందర్, పలువురు పరిపాలన, ఆరోగ్య అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ అవయవ దాన దినోత్సవంపై ఎస్వీఐటీఎస్‌లో భారీ అవగాహన కార్యక్రమం

**మహబూబ్‌నగర్, ఆగస్టు 14 (అక్షర కలం):**

ప్రపంచ అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో విశ్వేశ్వరయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం అవయవ దానంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి డి. ఇందిర ముఖ్య




అతిథిగా హాజరయ్యారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ప్రతినిధులు, వైద్య నిపుణులు, పోలీసు శాఖ అధికారులు, కళాశాల యాజమాన్య ప్రతినిధి డా. కిరణ్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ జి. భాస్కర్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డి. ఇందిర మాట్లాడుతూ.. అవయవ దానం ఎంతో మహోన్నతమైన సేవా కార్యక్రమమని తెలిపారు. ఒక వ్యక్తి మరణానంతరం తన అవయవాలను దానం చేయడం ద్వారా అనేక మంది జీవితాల్లో వెలుగులు నింపవచ్చని పేర్కొన్నారు. అవయవ దానంపై సమాజంలో ఉన్న అపోహలను తొలగించి, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు అవయవ దానం వల్ల కలిగే ప్రయోజనాలు, దానానికి సంబంధించిన చట్టపరమైన అంశాలు, అవయవ దానం చేసే విధానం, పాటించాల్సిన నిబంధనలు, తీసుకోవాల్సిన చట్టపరమైన జాగ్రత్తలపై నిపుణులు వివరించారు. అవయవ దానం ద్వారా మరణించిన వ్యక్తి మరికొందరి జీవితాల్లో చిరస్థాయిగా నిలిచే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం విద్యార్థులతో అవయవ దాన ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అవయవ దానంపై అవగాహన పెంచుకుంటామని, సమాజంలో కూడా చైతన్యం తీసుకొస్తామని ప్రతిజ్ఞ చేశారు. "అవయవ దానం -- మరణానంతరం కూడా మరొకరికి జీవితాన్ని అందించే మహోన్నత దానం" అనే సందేశంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల్లో అవయవ దానంపై చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎన్‌సీడీ, ఏఆర్‌టీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ,

**రోగులకు నాణ్యమైన వైద్య సేవలు, నిరంతర చికిత్స అందించడమే లక్ష్యం:- డీఎంహెచ్‌ఓ డా. డి. రామారావు,**

**అక్షర కలం/ ఖమ్మం బ్యూరో :**

ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని నాన్-కమ్యూనికబుల్ డిసీజెస్ (చీజణ) క్లినిక్ మరియు యాంటీ రెట్రోవైరల్ థెరపీ (ూా=) కేంద్రాలను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో రోగులకు అందుతున్న వైద్య సేవలు, చికిత్సా విధానం, మందుల లభ్యత మరియు రికార్డుల నిర్వహణపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఎన్‌సీడీ (చీజణ) క్లినిక్ పరిశీలన,



ఎన్‌సీడీ క్లినిక్‌లో అధిక రక్తపోటు (ధ్రీ), మధుమేహం (ఐఖుఎవ్వం), క్యాన్సర్ మరియు ఇతర దీర్ఘకాలిక జీవనశైలి వ్యాధుల నిర్ధారణ, చికిత్స మరియు ఫాలో-అప్ సేవలను డీఎంహెచ్‌ఓ పరిశీలించారు. రోగులకు అవసరమైన మందుల లభ్యత, ఉచితంగా పంపిణీ చేస్తున్న మందుల వివరాలు, అలాగే ఫాలో-అప్ రిజిస్టర్లను తనిఖీ చేశారు.ఏఆర్‌టీ (ూా=) కేంద్రం సమీక్షించి,ఏఆర్‌టీ కేంద్రాన్ని సందర్శించిన డీఎంహెచ్‌ఓ, హెచ్‌ఐవీతో జీవిస్తున్న వ్యక్తులకు అందుతున్న వైద్య మరియు ఇతర సహాయక సేవలపై సమీక్ష నిర్వహించారు. రోగుల నమోదు ప్రక్రియ, వైరల్ లోడ్ పరీక్షలు, నిరంతర కౌన్సెలింగ్, చికిత్సకు కట్టుబడి మందులు క్రమం తప్పకుండా తీసుకునే విధానం (ఀతీమ్ఛ్ఎవత్ ూాంప్షవతీవఅఎవ), అలాగే అవసరమైన మందుల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.సిబ్బందికి డీఎంహెచ్‌ఓ ఆదేశాలు, చికిత్స పొందుతున్న రోగులకు మందుల కొరత లేదా చికిత్సలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని డీఎంహెచ్‌ఓ సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో వైద్యులు, సిబ్బంది ఆప్యాయంగా మాట్లాడుతూ, వారికి అవసరమైన మానసిక ధైర్యాన్ని కల్పించాలని సూచించారు.రోగులకు సంబంధించిన పరీక్షల వివరాలు, ఫాలో-అప్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో పక్కాగా నమోదు చేయాలని తెలిపారు. చికిత్స మధ్యలో నిలిపివేసిన లేదా ఫాలో-అప్‌కు హాజరుకాని (ూశీం ॅశీ ఖీశీశ్రీశ్రీశీష-బజూ) రోగులను గుర్తించి, వారిని తిరిగి చికిత్స పరిధి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, వారు నిరంతరంగా చికిత్స పొందేలా పర్యవేక్షించడం, మందుల లభ్యతను నిర్ధారించడం మరియు సేవల్లో ఎలాంటి అంతరాయం లేకుండా చూడటం తమ ప్రధాన లక్ష్యమని డీఎంహెచ్‌ఓ డా. డి. రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఎన్‌సీడీ విభాగానికి చెందిన నర్సింగ్ ఆఫీసర్లు రేవతి, రాణి, ఏఆర్‌టీ విభాగ అధిపతి డా. మోహన్ రావు, వైద్యాధికారులు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ పిలుపుమేరకు టేకులపల్లి లో భారీ తిరంగా ర్యాలీ.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-**

భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఇల్లందు నియోజకవర్గంలోని టేకులపల్లి లో శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ జరిగింది. మన దేశ 80 వ స్వతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు శుక్రవారం టేకులపల్లి మండల కేంద్రం లో ఘనంగా తీరంగా ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పూణ్యా నాయక్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం పొంది 80 సంవత్సరాలు అవుతున్న సందర్భంలో దేశ అభివృద్ధి,భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని ప్రజలంతా దేశభక్తి భావంతో ఐక్యంగా ఉండి దుష్ట శక్తులు,విచ్ఛిన్నకర శక్తులు, తుక్డే గ్యాంగ్ ల నుండి దేశాన్ని రక్షించుకునే బాధ్యత ప్రజలపై ఉందని,ముఖ్యంగా విద్యార్థి,యువత చేతుల్లో దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని పేర్కొన్నారు. ఉగ్రవాద మతోన్మాద



శక్తులు భారతదేశాన్ని అల్లకల్లోలం చేయాలని దుష్ట కుయుక్తి కుట్రలకు భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ తీసుకునే చర్యలతో వారి ఆటలు సాగడం లేదని, భారత దేశ పటానికి ప్రపంచ పటంలో గౌరవప్రద స్థానంలో ఉంచిన ప్రధాని నరేంద్ర మోడీకి అండదండలు అందివ్వాలని, తిరంగా జెండా రెపరెపలే దేశ వ్యతిరేక శక్తుల గుండెల్లో గుబగుబలు రేకెత్తిస్తున్న బిజెపి ప్రభుత్వానికి ప్రజలంతా వెన్నుదన్నుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,టేకులపల్లి బీజేపీ ఇంచార్జ్ దోమల మహేశ్వర్, టీచర్ సెల్ జిల్లా నాయకులు వాంకుడోత్ హాథిరాం,మావునూరి మాధవ్,మండల అధ్యక్షులు శంభు నాయక్,మాజీ మండల అధ్యక్షులు బాలాజీ నాయక్, డ్రావ్ సింగ్, చిక్క వెంకటేశ్వర రావు,రవి రాథోడ్ తదితర నాయకులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తులకు అందుబాటులో సమాచార కేంద్రం.

**అక్షర కలం / భద్రాచలం**

జైశ్రీరామ్. ఈరోజునుండిమిథిలాప్రాంగణంవద్దభక్తులసమాచారంనిమిత్తం. ప్రత్యేకంగా ఒక సమాచారకేంద్రాన్ని ఆలయ ఈవో దామోదర్ రావు, ప్రారంభించారుఇట్టిసమాచారకేంద్రంలోస్వామివారిదర్శనార్థమయ్యేవచ్చుభక్తులుఆలయంసంబంధించిఅన్నిసమాచారాలనుతెలుసుకొనేసదుపాయాన్నికల్పించి రాబోవు రోజుల్లోఅక్కడేవివిధసేవలటిక్కెట్లనువిక్రయించేవిధంగాచర్యలుతీసుకుంటున్నారువచ్చేభక్తులుఇట్టిసమాచారకేంద్రాన్నిసంప్రదించివారికిఅవసరమైనసమాచారమును పొంది స్వామి వారి కార్యక్రమాలలోపాల్గొనే విధంగా చొరవతీసుకోవడంజరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో దామోదర్ రావు,ఏఈవోలు సూపర్డెంట్లుఆలయసిబ్బందితదితరులు పాల్గొన్నారూ



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట





# కుల్‌దీప్ కు తుది జట్టులో స్థిరత్వం కల్పించాలి

## టీమిండియా మాజీ స్పిన్నర్ మురళీ కార్తీక్ సూచన

భారత స్టార్ చైనామన్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌ను టీమ్ మేనేజ్‌మెంట్ సరిగ్గా ఉపయోగించుకోవట్లేదనే ఆందోళన మాజీ క్రికెటర్లలో తీవ్రమవుతోంది. 15 మందిలో ఉంటున్నప్పటికీ అతడికి తుది జట్టులో మాత్రం ఆడే అవకాశం రావట్లేదు. ఇటీవల ఇంగ్లాండ్‌తో ముగిసిన మూడు వన్డేల సిరీస్‌లోనూ అతడు బెంచ్‌కే పరిమితమయ్యాడు. ఈ నేపథ్యంలో శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు ముందు కుల్‌దీప్‌ను ఉద్దేశించి.. టీమిండియా మాజీ స్పిన్నర్ మురళీ కార్తిక్ కీలక వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మ, ద్రవిడ్ హయాంలో కుల్‌దీప్‌ను ఒక అసలైన మ్యాచ్ విన్నర్‌గా చూస్తూ పూర్తి స్వేచ్ఛ, భరోసా ఇచ్చారని గుర్తు చేశాడు. ప్రస్తుత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సైతం అదే బాటలో ఈ స్పిన్నర్ విషయంలో అలాంటి నిర్ణయాలే తీసుకోవాలని హితవు పలికాడు. కాగా రాహుల్ ద్రవిడ్ కోచింగ్ హయాంలో (2021 నవంబర్ నుంచి 2024 జూన్ వరకు) కుల్‌దీప్ అన్ని ఫార్మాట్లలో కలిపి నెలకు సగటున 2 మ్యాచ్‌ల చొప్పున 60 మ్యాచ్‌లు ఆడాడు. అయితే గంభీర్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ సగటు నెలకు 1.5 మ్యాచ్‌లకు (38 మ్యాచ్‌లు) పడిపోయింది. ముఖ్యంగా ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో కుల్‌దీప్‌ను కాదని నలుగురు పేసర్లతో బరిలోకి దిగడం అతని ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మారిందని విశ్లేషకులు భావిస్తున్నారు. కుల్‌దీప్ పట్ల ప్రస్తుత మేనేజ్‌మెంట్ వ్యవహరిస్తున్న తీరుపై సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా తన యూట్యూబ్ ఛానెల్‌లో బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం. గంభీర్ హయాంలో బౌలింగ్ పదును కంటే బ్యాటింగ్ డెప్త్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడంపై మురళీ కార్తీక్ అభ్యంతరం వ్యక్తం చేశాడు. టెస్టు మ్యాచ్ గెలవాలంటే ప్రత్యర్థి 20 వికెట్లు తీయడం అత్యంత కీలకమని వ్యాఖ్యానించాడు. కేవలం బ్యాటింగ్ డెప్త్ కోసం బౌలింగ్‌ను బలహీనపర్చకూడదని పేర్కొన్నాడు. కుల్‌దీప్ బ్యాట్‌తో ఏమీ అసమర్థుడు కాదని, నైట్‌వాచ్‌మన్‌గా ఎన్నోసార్లు ఎక్కువ సేపు క్రీజులో నిలబడిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశాడు. జడేజా, అశ్విన్ వలె భారీ హిట్టింగ్ చేయలేకపోయినా, ఒక ప్రామాణిక స్పిన్ బౌలర్‌గా ప్రపంచంలో ఎక్కడైనా వికెట్లు తీయగల సత్తా కుల్‌దీప్‌కు ఉందని కొనియాడాడు. తుది జట్టులో తన స్థానం ఖాయమనే భరోసా కల్పించినపుడే ఆటగాళ్లు అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తారని ఈ సందర్భంగా మురళీ కార్తిక్ చెప్పుకొచ్చాడు.



# భారత్-అఫ్గాన్ టీ20 షెడ్యూల్ విడుదల

భారత్, అఫ్గానిస్థాన్ క్రికెట్ జట్ల మధ్య మరో రసవత్తర సమరానికి రంగం సిద్ధమైంది. అఫ్గానిస్థాన్ హోస్ట్ చేసే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు ఢిల్లీలోని ప్రతిష్టాత్మక అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియం ఆతిథ్యమివ్వనుందని అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు, బీసీసీఐ సంయుక్తంగా వెల్లడించాయి. సెప్టెంబర్ 13న తొలి టీ20, సెప్టెంబర్ 15న రెండో టీ20, సెప్టెంబర్ 17న మూడో టీ20 మ్యాచ్‌లు ఒకే వేదికపై జరగనున్నాయి. అఫ్గానిస్థాన్ తమ స్వదేశీ సిరీస్‌లను భారత్, యూఏఈలలో ఆడుతున్న నేపథ్యంలో, ఈ ద్వైపాక్షిక సిరీస్‌కు భారత్‌నే హోస్ట్ వేదికగా ఎంచుకుంది.అఫ్గానిస్థాన్‌లో క్రికెట్ అభివృద్ధికి బీసీసీఐ ఎల్లప్పుడూ సంపూర్ణ మద్దతు ఇస్తుందని బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ తెలిపారు. నాణ్యమైన ప్రత్యర్థి జట్లతో ద్వైపాక్షిక మ్యాచ్‌లు ఆడటం వల్ల అఫ్గాన్ ఆటగాళ్లకు అంతర్జాతీయ స్థాయిలో విలువైన అనుభవం లభిస్తుందని పేర్కొన్నారు. భారత అభిమానుల్లో అఫ్గాన్ ఆటగాళ్లకు ఉన్న ఆదరణ ఇరు దేశాల క్రికెట్ అనుబంధాన్ని మరింత బలోపేతం చేసిందని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా పేర్కొన్నారు. 2018లో అఫ్గాన్ తొలి చారిత్రక టెస్టుకు ఆతిథ్యమిచ్చిన భారత్, ఇటీవలే జూన్‌లో టెస్ట్, వన్డే సిరీస్‌లను నిర్వహించిన సంగతిని ఆయన గుర్తుచేశారు. ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రోహన్ జైట్లీ ఈ సిరీస్ పట్ల హర్షం వ్యక్తం చేశారు. అరుణ్ జైట్లీ స్టేడియంలో ఇరు జట్లకు అత్యుత్తమ వసతులు కల్పిస్తామని, ఢిల్లీ క్రికెట్ అభిమానులకు ఈ మూడు టీ20 మ్యాచ్‌లు సరికొత్త వినోదాన్ని అందిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సిరీస్ అఫ్గానిస్థాన్ క్రికెట్‌కు ఎంతో కీలకమని ఏసీబీ చైర్మన్ మిర్వైస్ అష్రఫ్ పేర్కొన్నారు. బీసీసీఐతో ఉన్న దీర్ఘకాలిక సంబంధాల్లో ఇది మరో కీలక ముందడుగు అని, భారత్ వేదికగా ఈ సిరీస్ నిర్వహించడం ద్వారా వాణిజ్య, సాంకేతిక, క్రీడా రంగాల్లో తమకు ఎంతో లబ్ధి చేకూరుతుందని తెలిపారు. కాగా బీసీసీఐ, ఏసీబీ ప్రకటనతో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు షాక్ తగిలినట్లయింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సినిమా
CINEMA



# అసభ్యకరమైన పోస్టులు తొలగించండి

## జాన్వీ కపూర్ పిటిషన్‌పై కోర్టు ఆదేశం

ప్రముఖ బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పేరు, ఫొటోలు, వీడియోలను అడ్డుపెట్టుకుని సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు, ఏఐ ద్వారా సృష్టించిన డీప్‌ఫేక్ వీడియోలను ప్రచారం చేస్తున్నారని ఆమె తరఫు న్యాయవాది కోర్టులో వాదించారు. అయితే ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనూప్ జైరామ్ భంభాని కీలక ఆదేశాలు జారీ చేశారు. అసభ్యకరంగా ఉన్న కంటెంట్‌ను, అలాగే ఎవరైనా ఆమె పేరును వాణిజ్యపరంగా దుర్వినియోగం చేస్తుంటే ఆ పోస్టులను తక్షణమే తొలగించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. పర్సనాలిటీ రైట్స్ అనే భావనకు ఒక సరైన హద్దు ఉండాలని, సెలబ్రిటీల హక్కులను రక్షించడంతోపాటు భావప్రకటన స్వేచ్ఛను కూడా సమతుల్యం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అన్ని ఫ్యాన్ పేజీలపై ఒకేసారి నిషేధం విధించలేమని కోర్టు పేర్కొంది. కేవలం వాణిజ్య ప్రయోజనాల కోసం లేదా డబ్బు సంపాదనే లక్ష్యంగా ఎవరైనా ఆమె పేరును వాడుకుంటేనే కచ్చితంగా చర్యలు తీసుకోవచ్చునని, అయితే అన్ని ఫ్యాన్ పేజీలను నేరపూరితమైనవిగా పరిగణించలేమని తెలిపారు. కొందరు వ్యంగ్యంగా లేదా విమర్శనాత్మక ధోరణిలో కూడా పోస్టులు చేసే అవకాశం ఉందని న్యాయమూర్తి గుర్తుచేశారు. ఈ కేసులో మెటా తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్ తరఫున ఇప్పటికే 4,000కు పైగా యూఆర్ఎల్‌లను సమర్పించారని, అయితే ఆ కంటెంట్ అంతా ఒకేలా అభ్యంతరకరంగా లేదని కోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో, ఆరోపణలు ఎదుర్కొంటున్న కంటెంట్‌ను స్పష్టమైన వర్గాలుగా విభజించి తదుపరి విచారణకు కోర్టు ముందుంచాలని పిటిషనర్ తరఫు న్యాయవాదిని న్యాయమూర్తి ఆదేశించారు. గతంలో కూడా పలువురు ప్రముఖ నటీనటులు, క్రీడాకారులు, రాజకీయ నాయకులు తమ వ్యక్తిత్వ హక్కుల రక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.



# ఇక సినిమాల్లో అవకాశాలు రావనుకున్నా నటి సమంత

నటి సమంత 'మా ఇంటి బంగారం'తో విజయాన్ని సొంతం చేసుకున్నారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. యాక్షన్ సినిమాల్లో నటించడం అంత సులభమైన విషయం కాదన్నారు. సొంతంగా సినిమాలు నిర్మించడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిర్మాణ రంగం తనకిచ్చిన సృజనాత్మక స్వేచ్ఛ.. నటన ఇవ్వలేదని తెలిపారు. మయోసైటిస్ వచ్చిందని తెలిసినప్పుడు ఓ ఆలోచన నన్ను కలవరపెట్టింది. ఇక సినిమాలోకి తీసుకోవడానికి నిర్మాతలు ఆలోచిస్తారేమోనని భయపడ్డాను. కానీ, ఇప్పుడు నేనే నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి సినిమాలు నిర్మిస్తున్నాను. వరుస ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నాను. చిత్ర పరిశ్రమలో కొనసాగుతూనే కెమెరా ముందు కాకుండా వెనక కూడా నాకు నచ్చిన పనులు చేస్తున్నాను' అని అన్నారు. యాక్షన్ పాత్రల గురించి సమంత మాట్లాడుతూ, 'ది ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్: హనీ బన్నీ సిరీస్‌లలో నేను చేసిన యాక్షన్ సీన్లకు మంచి స్పందన రావడం ఆశ్చర్యాన్ని కలిగించింది. అమ్మాయిలు యాక్షన్ సన్నివేశాలు చేస్తే ప్రేక్షకులు అంత సులభంగా అంగీకరించరు.

# 4న వస్తోన్న క్రైమ్ థ్రిల్లర్ మిర్జాపూర్ మూవీ

భారతీయ ఓటీటీ చరిత్రలో సంచలనం సృష్టించడంతో పాటు అత్యంత ప్రజాదరణ పొందిన క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై అలరించేందుకు సిద్ధమైంది. అమెజాన్ ఎమ్‌జీఎం స్టూడియోస్ మరియు ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై రితేష్ సిధ్వాని, ఫర్హాన్ అక్తర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ట్రైలర్ విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రానికి గుర్‌మీత్ సింగ్ దర్శకత్వం వహిస్తుండగా, సిరీస్‌లో అదరగొట్టిన ప్రధాన నటీనటులందరూ మళ్లీ పెద్ద తెరపై తమ విశ్వరూపం చూపించడానికి వస్తున్నారు. 'సింహాసనం అనేది రాజకీయాల ద్వారా రాదు, అలా అని వంశపారంపర్యంగానూ రాదు? కేవలం బాహుబలం ఉంటేనే సింహాసనం దక్కుతుంది అనే పవర్‌ఫుల్ డైలాగ్‌తో ట్రైలర్ ఆకట్టుకుంటుంది. ఓటీటీలో వెబ్ సిరీస్‌గా ప్రేక్షకులను అలరించిన ఈ నేర ప్రపంచాన్ని, మరింత భారీ హంగులతో, అత్యున్నత నిర్మాణ విలువలతో వెండితెర కోసం మలిచారు. గతంలో సిరీస్‌లో మరణించినట్లు చూపించిన మున్నా భయ్యా (దివ్యేందు) పాత్ర ఈ చిత్రంలో మళ్లీ రీఎంట్రీ ఇస్తుండటం అభిమానులకు అసలైన విందుగా మారనుంది. ఇక మిర్జాపూర్ సింహాసనం కోసం జరిగే పోరులో కాలీన్ భయ్యా (పంకజ్ త్రిపాఠి), గుడ్డూ పండిట్ (అలీ ఫజల్) మరియు మున్నా భయ్యా మధ్య జరిగే రక్తపాతంతో కూడిన పోరాటం ట్రైలర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రంలో పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్, దివ్యేందులతో పాటు శ్వేతా త్రిపాఠి, రసికా దుగ్గల్, అభిషేక్ బెనర్జీ, జితేంద్ర కుమార్, రవి కిషన్ మరియు పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# నేడే 'మహిళా సంఘాల పెట్రోల్ బంక్' ప్రారంభం

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ చంద్రశేఖర్

ప్రారంభించనున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

మహిళా సంఘాల ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఎస్ఎల్బీసీ వద్ద ఏర్పాటుచేసిన పెట్రోల్ పంపు ను శనివారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్న దృష్ట్యా పెట్రోల్ పంప్ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. శుక్రవారం అయన ఎస్ ఎల్ బి. సి వద్ద ఉన్న మహిళా సంఘాల పెట్రోల్ పంపు ప్రారంభోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మహిళ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న పెట్రోల్ పంపును ప్రారంభించానున్నారని తెలిపారు. అక్కడే ఉన్న మహిళ స్వయం సహాయక సంఘాల పెట్రోల్ పంప్ నిర్వహణ సిబ్బందితో ఆయన మాట్లాడుతూ జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ పంపు ను నిర్వహిస్తున్నందున ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, పెట్రోల్ పంపు ఏలా నిర్వహించాలో ఇది వరకే శిక్షణ ఇవ్వడం జరిగిందని, వినియోగదారులతో ప్రవర్తించే తీరు, వ్యాపారాన్ని వృద్ధి చేసుకునే నైపుణ్యం, తదితర అంశాలపై వారికి వివరించారు. అంతేకాక పెట్రోల్ పంపు పరిసరాలు, పెట్రోల్ పంపు వద్ద పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా వచ్చిన వినియోగదారులతో సౌమ్యంగా మాట్లాడుతూ మంచి సేవలు అందించాలని చెప్పారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధికారులు, తదితరులు ఉన్నారు.

# వాల్టా చట్టం ప్రకారమే బోర్లు వేయాలి : తహశీల్దార్ విజయ్ కుమార్



అక్షర కలం : చిట్యాల

చిట్యాల: రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో భూగర్భ జలాల పరిరక్షణకు వాల్టా చట్టాన్ని తప్పనిసరిగా పాటించాలని చిట్యాల మండల తహశీల్దార్ విజయ్ కుమార్ సూచించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండల పరిధిలోని బోరుబండ్ల యజమానులతో తహశీల్దార్ విజయ్ కుమార్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బోరుబండి యజమాని భూగర్భ జలాల శాఖకు రూ.1,000 చలానా చెల్లించి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న బోరుబండ్లకు మాత్రమే బోర్లు వేసే అర్హత ఉంటుందని స్పష్టం చేశారు. రైతుల భూముల్లో బోర్లు వేసే ముందు సంబంధిత రైతు వాల్టా చట్టం ప్రకారం ముందస్తు అనుమతులు పొందాడో లేదో బోరుబండి యజమానులు పరిశీలించాలని సూచించారు. అనుమతులు పొందిన భూముల్లో మాత్రమే బోర్లు వేయాలని, నిబంధనలు ఉల్లంఘించి బోర్లు వేస్తే సంబంధిత బోరుబండ్ల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిట్యాల మండల రైతులు కూడా బోర్లు వేయించుకునే ముందు సంబంధిత అధికారుల నుంచి వాల్టా చట్టం ప్రకారం అవసరమైన అన్ని అనుమతులు తప్పనిసరిగా పొందాలని తహశీల్దార్ సూచించారు. ఈ సమావేశంలో బోరుబండ్ల యజమానుల సంఘం మండల అధ్యక్షుడు ఇమ్మాడి వెంకన్నతో పాటు పలువురు బోరుబండ్ల యజమానులు పాల్గొన్నారు.

# బీబీనగర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా టంటం రాఘవేందర్ నియమికం

అక్షరకలం బిబినగర్

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బీబీనగర్ టౌన్ అధ్యక్షులు గా టంటం రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శి గా పేరబోయిన బస్వరాజ్ ని అందరి సమక్షంలో నియమించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళ్ రెడ్డి, బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజాల రామాంజనేలు గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ పొట్టోళ్ల గౌడ్, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ లు గోలి నరేందర్ రెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్, కొలను నిఖీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇకపై ప్రతి సోమవారం మండల స్థాయిలోనే 'ప్రజావాణి'

## 15 రోజుల్లోగా సమస్యలు పరిష్కరించాలి

## నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## అధికారులతో వీసీలో కలెక్టర్ చంద్రశేఖర్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

ప్రజల సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేలా ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణికి ఎంపీడీవో, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్‌తో పాటు, ప్రత్యేక అధికారులు హాజరు కావాలన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహణ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, వర్షాకాలంలో మొక్కలు నాటే కార్యక్రమాలపై సమీక్షించారు. ఇకపై ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహించాలని ,ప్రజల నుండి స్వీకరించిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి 15 రోజుల్లోగా పరిష్కరించాలని,ప్రజావాణికి వచ్చే ప్రతి వ్యక్తి సమస్యను అధికారులు ఓపికగా విని అర్థం చేసుకోవాలని, ప్రజల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. ప్రజావాణిలో పాల్గొనని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. టెంట్లు, టేబుల్లు, కుర్చీలు, మంచినీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. ప్రజావాణి ముగిసిన తర్వాత అధికారులు సమీక్ష నిర్వహించి, ఆ వారం వచ్చిన దరఖాస్తులపై శాఖల వారీగా చర్చించి పరిష్కార చర్యలు చేపట్టాలని తెలిపారు.



అవసరమైన సందర్భాల్లో సర్పంచులకు కూడా సమాచారం అందించాలని సూచించారు. మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని,శాఖల వారీగా వచ్చిన ఫిర్యాదులను సమీక్షించి ప్రజలకు సరైన సమాధానం ఇవ్వాలని, అవసరమైన ప్రాథమిక సమాచారాన్ని అందిస్తూ సమస్య పరిష్కారమయ్యే వరకు బాధ్యతగా వ్యవహరించాలని,ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని,మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణికి సంబంధించి సాంకేతికంగా అందరూ అనుసంధానం అయ్యేలా మొబైల్ లింక్ ఏర్పాటు చేయాలని, ఎంపీడీవోలు, ఆర్డీవోలు, తహసీల్దార్లు తదితర అధికారులు లింక్‌ను ఓపెన్ చేసుకొని కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలే ప్రభుత్వానికి ముఖ్యమని, వారి సమస్యలను పరిష్కరించడమే అధికారుల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించి, ప్రజలు సులభంగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు. జిల్లాలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వర్షాలు వచ్చినచోట వనమహోత్సవం కింద విస్తృతంగా మొక్కలు నాటాలని, కొన్ని ప్రాంతాలలో వర్షాలు కురుస్తున్నందున సద్వినియోగం చేసుకొని విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామాలు, అనువైన ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# లక్ష్యంతో చదివితేనే ఉన్నత భవిష్యత్తు

## నల్గొండ కలెక్టర్ చంద్రశేఖర్

## బొట్టుగూడ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్‌లు, నోట్‌బుక్స్ అందజేత

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

విద్యార్థులు చదువుతో పాటు, వివిధ పోటీ పరీక్షల్లో పోటీ పడేలా చదవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన నల్గొండ లోని బొట్టుగూడ ప్రతీక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫార్మ్ ,నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. 8వ తరగతి




విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 8 వ తరగతి విద్యార్థులు నేషనల్ మీన్ మెరిటోరియస్ స్కాలర్షిప్ (ఎన్.ఎం.ఎం.ఎస్ ) పరీక్షకు హాజరు కావాలని, ఇందుకు కష్టపడి చదవాలని సూచించారు. మెరిటోరియస్ స్కాలర్షిప్ పరీక్ష ఉత్తీర్ణులైతే 8వ తరగతి నుండి ఇంటర్ వరకు ప్రతి సంవత్సరం 12000 రూపాయల ఉపకార వేతనం విద్యార్థులకు వస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సంవత్సరం డిసెంబర్ మొదటి వారంలో ఈ పరీక్ష ఉంటుందని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1200 మంది విద్యార్థులకు ఈ మెరిటేరియస్ స్కాలర్షిప్ వచ్చే అవకాశం ఉందని, అందువల్ల జిల్లాలోని విద్యార్థులు బాగా చదవాలన్నారు. ఈ పరీక్షకు హాజరు కావడం వల్ల ఇతర పోటీ పరీక్షలకు హాజరయ్యేందుకు మంచి అవకాశమని, దీనిని స్ఫూర్తి గా తీసుకొని ఇతర పోటీ పరీక్షలకు హాజరు కావాలన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యంతో చదువుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, యూనిఫామ్స్, ఐడి కార్డ్స్ జాగ్రత్తగా ఉంచుకోవాలని, నైతిక విలువలు పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనా రెడ్డి, ఎంఈఓ అరుంధతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పడాల సురేష్ కుమార్, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# యాదగిరిగుట్ట దేవస్థాన పాలకమండలి కీలక నిర్ణయాలు

--రూ.56 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు ఆమోదం

అక్షరకలం బిబినగర్




యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం (వైటిడి) ధర్మకర్తల మండలి రెండవ సమావేశం ప్రెసిడెన్షియల్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించబడింది. చైర్మన్ డా. ఎమ్.సత్యనారాయణ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో భక్తుల సౌకర్యార్థం, ఆలయ అభివృద్ధికి సంబంధించి మొత్తం 26 ప్రధాన అంశాలతో పాటు 5 టేబుల్ అజెండా అంశాలకు బోర్డు ఆమోదం తెలిపింది.

అభివృద్ధి నిర్ణయాలు...

?భారీ నిర్మాణాలు: కొండపై పుష్కరిణి వద్ద రూ.43.12 కోట్లతో దీక్షాపరుల మండపం, బాలాలయం స్థలంలో రూ.9.87 కోట్లతో నిత్య కళ్యాణ మండపం, రాయిగిరి వద్ద రూ.3.16 కోట్లతో భారీ ఆర్చ్ నిర్మాణాలకు ఆమోదం తెలిపారు. ఈ నిత్య కళ్యాణ మండపం, ఆర్చ్‌లను చైర్మన్ డా. ఎమ్.సత్యనారాయణ రెడ్డి సొంత ఖర్చులతో నిర్మించనున్నారు. ?ఆధ్యాత్మిక వసతులు: దేవస్థాన పరిసరాల్లో వేద పాఠశాల, విశ్వవిద్యాలయం 40 ఎకరాల్లో మోడల్ గోశాల ఏర్పాటు చేయనున్నారు. ?అన్నప్రసాద విస్తరణ: అన్నప్రసాద స్వీకరణ సామర్థ్యాన్ని 1,500 నుండి 2,000 మందికి పెంచుతూ, ఆధునిక పరికరాల కొనుగోలుకు రూ.18 లక్షల టెండర్లకు ఆమోదం తెలిపారు. ?డిజిటలైజేషన్ అండ్ విజన్-2047: టిసిఎస్ సంస్థ సహకారంతో ఆన్‌లైన్ సేవలు, ఐటీ వ్యవస్థను ఆధునీకరించనున్నారు. అలాగే 'విజన్-2047' అభివృద్ధి వ్యూహపత్రం తయారీకి ఐ ఎస్ బి ని నియమించేందుకు బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

?గ్రీన్ ఎనర్జీ: దేవస్థానంపై ఆర్థిక భారం తగ్గించేందుకు భవనాలు, పార్కింగ్ స్థలాల్లో 4 మెగావాట్ల సోలార్ గ్రిడ్ ఏర్పాటు చేయనున్నారు.

?--దాతల భాగస్వామ్యం..

కొండకింద రూ.9 లక్షలతో రెండవ కళ్యాణకట్టను బోర్డు సభ్యులు శ్రీ గుండా మల్లయ్య గారు సొంత ఖర్చులతో నిర్మించనున్నారు. ఆలయ దక్షిణ భాగంలో ఎలక్ట్రానిక్ శంఖు చక్ర నామాల లైటింగ్ను సభ్యురాలు కొణిదెల సురేఖ గారు తమ స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయనున్నారు. పుష్కరిణి ప్రాంతంలో కోతుల నివారణకు సోలార్ ఫెన్సింగ్ ను ఈశ్వరమ్మ యాదవ్ గారు స్వంత ఖర్చులతో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారు. మెట్ల మార్గంలో దాతల సహకారంతో షెడ్ నిర్మాణానికి సంబంధించి ఎం ఓ యు ను ఆమోదించారు. ?ఇతర వసతులు: డోనార్ అండ్ ప్రిలిగ్రిమ్ ఎమినిటీ సెంటర్లు, ప్రధాన కూడళ్లలో గరుడాళ్వార్, రామానుజులు వంటి రాతి విగ్రహాల ఏర్పాటుకు నిర్ణయించారు.

ప్రోటోకాల్ దర్శనాల్లో పారదర్శకత..

ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు వ్యక్తిగతంగా వచ్చినప్పుడు మాత్రమే ప్రోటోకాల్ దర్శనం కల్పిస్తారు. సిఫారసు లేఖలు లేదా ఫోన్ సందేశాల ఆధారంగా వచ్చే వాహనాలకు కొండపైకి ప్రవేశం, దర్శనం కోసం నిబంధనల ప్రకారం నిర్దేశిత టిక్కెట్లు తీసుకోవాల్సిందేనని, భక్తులందరికీ సమాన అవకాశం కల్పిస్తూ బోర్డు స్పష్టమైన తీర్మానం చేసింది.

# ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కార్యవర్గ ప్రమాణ స్వీకారం

అక్షర కలం, చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరైనారు. ఆయన సమక్షంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి వెంకటలక్ష్మి చేత నూతన చైర్మన్ గా గొబ్బిళ్ళ మురళి గురు స్వామి,ధర్మకర్తలుగా గుగులోతు అరుణ శంకర్ నాయక్,వర్గాల రవి గౌడ్,ఆవుల యేసు యాదవ్,దాడి యశ్వంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి సహకరిస్తారని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి పుష్ప గుచ్చాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోగదాల పావని రమేష్ గౌడ్,మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,పబ్బు రాజు గౌడ్,వెన్ రెడ్డి రాజు,మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్,చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిలర్లు,వివిధ పార్టీల రాజకీయ నాయకులు,వ్యాపా రస్తులు,భక్తులుశ్రేయోభిలాషులు,తదితరులు,పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# అధికారుల సమన్వయంతోనే సమగ్ర అభివృద్ధి -- ఎమ్మెల్యే బాలు నాయక్

**అక్షరకలం దేవరకొండ**

ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికీ చేరినప్పుడే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. శుక్రవారం దేవరకొండ మండల స్థాయి అధికారులతో ఆయన వివిధ శాఖల పనితీరు, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై విస్తృతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, రెవెన్యూ, వ్యవసాయ, ఉపాధి హామీ, విద్య, వైద్య తదితర శాఖల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు.గ్రామ పంచాయతీల పరిధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధిదీపాలతో పాటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు, శాశ్వత ఆస్తులు సమకూరేలా పనులను ఎంపిక చేయాలన్నారు. ముఖ్యంగా చెరువుల పూడికతీత, కాలువల అభివృద్ధి, మొక్కల పెంపకానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మండల కార్యాలయాల్లో జరిగే సమీక్షలు కేవలం సమావేశాలకే పరిమితం






కాకూడదు. ఇక్కడ తీసుకున్న ప్రతి నిర్ణయం గ్రామస్థాయిలో అమలు కావాలి. ప్రజల సమస్యలను గుర్తించి, పరిష్కారం చూపించడమే ఈ సమావేశాల అసలు ఉద్దేశం" అని ఎమ్మెల్యే బాలు నాయక్ స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా చూడాలని, పంటల సాగుపై తగిన సలహాలు ఇవ్వాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ ద్వారా రేషన్ సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలన్నారు.
సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరేలా పనులు చేపట్టాలని సూచించారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించినప్పుడే ప్రగతి వేగవంతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో, డీఎల్‌పీఓ, మండల ప్రత్యేకాధికారి, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే పాలన.. మౌలిక వసతుల కల్పనే ధ్యేయం -- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**అక్షరకలం దేవరకొండ**

పట్టణ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, వాటి శాశ్వత పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని దేవరకొండ శాసనసభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం దేవరకొండ పట్టణంలోని 7వ వార్డులో నిర్వహించిన "మార్నింగ్ వాక్ విత్ పీపుల్" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలో రూ.70 లక్షలు, రూ.50 లక్షలు, రూ.35 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మించిన రోడ్ల నాణ్యతా ప్రమాణాలు, ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలపై స్థానిక అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డులోని పలు కుటుంబాలను స్వయంగా కలిసి, వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారుల నిర్మాణానికి సంబంధించి ప్రజలు విన్నవించిన సమస్యలపై తక్షణమే స్పందించారు. సమస్యల తీవ్రతను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, కాలయాపన లేకుండా సాధ్యమైనంత త్వరగా పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు.

## నానో ఎరువులతో సాగు ఖర్చు తగ్గింపు, దిగుబడి పెంపు



**మందమర్రి, ఆగస్టు 14 అక్షర కలం:**

రైతులు నానో ఎరువులను సమర్థవంతంగా వినియోగించడం వల్ల ఎరువుల వినియోగ సామర్థ్యాన్ని పెంచి, సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చునని మండల వ్యవసాయ అధికారిణి జి కిరణ్మయి తెలిపారు. శుక్రవారం మండలంలో వ్యవసాయ సాంకేతికత నిర్వహణ సంస్థ(ఆత్మ) ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన చేసి, నానో ఎరువుల వినియోగ సాంకేతికత – సమర్థవంతమైన పోషక యాజమాన్యం అనే అంశంపై మండలంలోని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కిరణ్మయి మాట్లాడుతూ, నానో యూరియా, నానో డిఏపి వంటి నానో ఎరువుల వినియోగ విధానం, పంట దశకు అనుగుణంగా పిచికారీ చేసే పద్ధతి, సరైన మోతాదు, పిచికారీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను వివరించారు. నానో ఎరువులను సిఫారసు చేసిన పంట, పంట దశలో మాత్రమే, లేబుల్ పై పేర్కొన్న మోతాదు, వ్యవసాయ శాఖ సిఫారసుల ప్రకారం వినియోగించాలని సూచించారు. పిచికారీకి శుభ్రమైన నీరు వాడాలని, ఉదయం లేదా సాయంత్రం సమయంలో పిచికారీ చేయాలని తెలిపారు. ఇతర పురుగుమందులు, ఎరువులతో కలిపే ముందు అనుకూలత నిర్ధారించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రాయోగిక అవగాహన కల్పించడంతో పాటు, సమతుల్య పోషక యాజమాన్యం, ఎరువుల సమర్థవంతమైన వినియోగం, స్థిరమైన వ్యవసాయం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎం రాజశేఖర్, కృషి సఖి లు వసంత, లిఖిత, ఆయిల్ పాం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అజయ్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ప్రజలకు విశ్వసనీయమైన సర్వే సమాచారాన్ని అందించడమే లక్ష్యంతో పునసర్వే....

- లైసెన్స్‌డ్ సర్వేయర్లను భూ సర్వే ప్రక్రియలో భాగస్వామ్యం...
- పునసర్వే పని కోసం 20 మంది అర్హులైన అభ్యర్థులకు లైసెన్సులు జారీ.....
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....

**మెదక్, ఆగస్టు 14(అక్షరకలం):**

ప్రజలకు విశ్వసనీయమైన సర్వే సమాచారాన్ని అందించడమే లక్ష్యంతో పున సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ లైసెన్స్ సర్వేయర్లను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ చాంబర్లో జిల్లాలో పునఃసర్వే పనులు చేపట్టేందుకు నిర్దేశిత అర్హత/శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన 20 మంది అర్హులైన అభ్యర్థులకు సర్వే మరియు భూ రికార్డుల శాఖకు చెందిన సంబంధిత అధికారుల సమక్షంలో ఎంపికైన అభ్యర్థులకు లైసెన్సులను లాంఛనంగా అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి రికార్డులను నవీకరించడంమరియుమెరుగుపరచడం, ఖచ్చితమైన సర్వే సరిహద్దులను స్థాపించడం, మరియు భూ యజమానులకు, ప్రజలకు విశ్వసనీయమైన సర్వే సమాచారాన్ని అందించడం అనే లక్ష్యంతో పునఃసర్వే కార్యక్రమాన్ని చేపట్టాలని,.లైసెన్స్ పొందిన సర్వే అభ్యర్థులు, సర్వే మరియు భూ రికార్డుల శాఖ నిర్దేశించిన సాంకేతిక విధానాలు, నియమాలు మరియు సూచనల ప్రకారం పునఃసర్వే కార్యకలాపాలను నిర్వహించడంలో సహాయపడతారని. సర్వేయర్లు తమ విధులను నిష్పక్షపాతంగా, కచ్చితంగా మరియు పారదర్శకంగా నిర్వర్తించాలని, అలాగే రెవెన్యూ మరియు సర్వే శాఖ అధికారులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వే కిషన్, సంబంధిత ల్యాండ్ సర్వీస్ సిబ్బంది లైసెన్స్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.



## మధిర అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**పనుల్లో నాణ్యాతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని అధికారులకు ఆదేశం**

**మధిర పట్టణంలో చేపట్టిన యూజీడీ, వైరా చెరువు పై రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

మధిర పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధిర పట్టణంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులు, వైరా చెరువుపై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రాంతాలను సందర్శించి, ఇప్పటివరకు పూర్తయిన పనులు, నిర్మాణ పురోగతి, పనుల వేగం, ఉపయోగిస్తున్న నిర్మాణ సామగ్రి నాణ్యత తదితర అంశాలను సంబంధిత అధికారులను





అడిగి తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంజూరు చేసిన పనులు లక్ష్యాలకు అనుగుణంగా కొనసాగాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, మధిర పట్టణ అభివృద్ధిలో భాగంగా యూజీడీ పనులు పూర్తయితే పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులు మరింత మెరుగుపడటంతో పాటు, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా పనులను దశలవారీగా, ప్రణాళికాబద్ధంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.యూజీడీ పనుల సందర్భంగా రహదారులు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, పనులు పూర్తయిన వెంటనే రోడ్ల పునరుద్ధరణను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో భద్రతా చర్యలు చేపట్టి, ప్రజలకు ముందస్తు సమాచారం అందించేలా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.అదేవిధంగా మధిరలో వైరా చెరువుపై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయితే చెరువు పరివాహక ప్రాంతంలో వరదలు, నీటి ప్రవాహం కారణంగా ఏర్పడే ముప్పును తగ్గించడంతో పాటు ప్రజలు, ఆస్తులకు రక్షణ కల్పించేందుకు దోహదపడుతుందని తెలిపారు.రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఇంజినీరింగ్ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, నిర్మాణ నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్మాణానికి వినియోగించే సిమెంట్, ఇసుక, కంకర, ఇనుము తదితర సామగ్రి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించాలని, ప్రతి దశలో ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.పనుల్లో ఎక్కడైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించి పనులకు ఆటంకం కలగకుండా చూడాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.మధిర పట్టణంలో చేపడుతున్న అన్ని అభివృద్ధి పనులు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంతో పాటు, ప్రజలకు నాణ్యమైన మౌళిక వసతులు అందించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వరి సాగుపై పూర్తిగా ఆధారపడొద్దు

**ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**అధికారులకు కలెక్టర్ ఆదేశం**

**అక్షర కలం రంగారెడ్డి**

వాతావరణ పరిస్థితులు, రానున్న రోజుల్లో వర్షపాతం అంచనాలు, అందుబాటులో ఉన్న నీటి వనరులను పరిగణనలోకి తీసుకుని రైతులు ప్రస్తుత సాగు సీజన్‌లో ముందస్తు ప్రణాళికతో పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు. ఈ నెల 15వ తేదీ తర్వాత వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉన్న నేపథ్యంలో అధిక నీటి అవసరం ఉండే వరి పంటపై పూర్తిగా ఆధారపడకుండా, తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపికలో అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా వర్షపాతం ఆధారంగా సాగు చేసే ప్రాంతాల్లో భవిష్యత్‌లో నీటి లభ్యత ఎలా ఉంటుందనే అంశాన్ని ముందుగానే అంచనా వేసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. జలాశయాలు, చెరువులు, కాలువలు, బోర్లు తదితర నీటి వనరుల లభ్యతను పరిశీలించిన అనంతరం మాత్రమే అధిక నీటి అవసరం ఉన్న పంటలను



సాగు చేయాలని తెలిపారు.

ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యత

వరి పంటకు ప్రత్యామ్నాయంగా కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ, మొక్కజొన్న, నువ్వులు తదితర తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను స్థానిక నేల స్వభావం, వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతకు అనుగుణంగా ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో కూరగాయలు, ఆయిల్‌పామ్ వంటి పంటలను కూడా వ్యవసాయ శాఖ సాంకేతిక సూచనల మేరకు సాగు చేయాలని తెలిపారు. ఒకే పంటపై పూర్తిగా ఆధారపడటం వల్ల వాతావరణ పరిస్థితుల్లో అనూహ్య మార్పులు వచ్చినప్పుడు రైతులు నష్టపోయే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా వాతావరణ ప్రతికూలతల ప్రభావాన్ని తగ్గించడంతో పాటు, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

రైతులకు గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలి

ప్రతి గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, వర్షపాతం అంచనాలు, నీటి లభ్యత, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు అందించడంతో పాటు, ఆయా ప్రాంతాలకు అనువైన పంటలను సూచించాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని, రైతుల సందేహాలను నివృత్తి చేయాలని కలెక్టర్ సూచించారు. విత్తనాల ఎంపిక, విత్తే సమయం, సాగు విధానం, నీటి వినియోగం, ఎరువుల వినియోగం తదితర అంశాలపై శాస్త్రీయ సూచనలు అందించాలని ఆదేశించారు.


సెప్టెంబర్‌లోనూ అప్రమత్తంగా ఉండాలి

సెప్టెంబర్ నెలలో కూడా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ఇప్పటి నుంచే పంటల ఎంపికపై తగిన నిర్ణయాలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, ఐఏఎస్ సూచించారు. భవిష్యత్ నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటి అవసరం ఉండే పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా సాగు మధ్యలో నీటి కొరత ఏర్పడే పరిస్థితిని నివారించవచ్చని తెలిపారు. వర్షపాతం సాధారణ స్థాయిలో లేకపోతే పంటలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉన్నందున రైతులు వాతావరణ హెచ్చరికలను నిరంతరం గమనించాలని కలెక్టర్ కోరారు. వాతావరణ శాఖ, వ్యవసాయ శాఖ జారీ చేసే సూచనలను పాటిస్తూ సాగు నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు.

## భారతదేశ జనాభా గణనలో భాగంగా...- కొల్చారం రైతు వేదికలో అధికారుల సమావేశం....

**కొల్చారం, ఆగస్టు 14(అక్షరకలం):**

భారతదేశ జనాభా గణనలో భాగంగా డీసీ హెచ్ బి (డిస్టిక్ సెన్సెస్ అండ్ వర్క్) కార్యక్రమాన్ని మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని రైతు వేదిక సమావేశంలో మండల తహసీల్దార్ శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో మండల అధికారులతో గ్రామాల వారీగా విద్య వైద్య నీరు పారిశుధ్యం కమ్యూనికేషన్ రవాణా సౌకర్యాలు బ్యాంకులు విద్యుత్ భూమి వినియోగం నీటిపారుదల ప్రధాన వ్యవసాయ ఉత్పత్తుల గురించి మౌలిక సదుపాయాల గురించి అవగాహన కల్పించడం జరిగింది గ్రామాలకు సంబంధించిన పరిశీలన చేయడం గురించి డీసీ హెచ్ బి మొబైల్ యాప్ లో క్షేత్రస్థాయి పరిశీలన అధికారులు డాటా సేకరించి మొబైల్ యాప్ లో నిక్షిప్తం చేయవలసి ఉన్నది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఉమారాణి, డిప్యూటీ తహసిల్దార్ నాగవర్ధన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుమలత, మండల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భవితా కేంద్రం విద్యార్థులకు ఆటలతో అభ్యాసం.. ప్లే మెటీరియల్ పంపిణి....

– తండ్రి జ్ఞాపకార్థం ఎంఈఓ ఉమారాణి సేవా కార్యక్రమం....



**కొల్చారం, ఆగస్టు 14(అక్షర కలం):**

కొల్చారం మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో భవితా కేంద్రంలో విద్యను అభ్యసిస్తున్న ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు కార్యాచరణ ఆధారిత అభ్యాసనం కు సంబంధించిన విద్య ఆట వస్తువులను ను శుక్రవారం పంపిణీ చేశారు. మండల విద్యాధికారి ఉమా రాణి తండ్రి, స్వర్గీయ కే. సాయిలు (రిటైర్డ్ ఎం ఆర్ వో) జ్ఞాపకార్థం, మండల విద్యాధికారి ఉమా రాణి ఆధ్వర్యంలో ఈ విద్య ఆట వస్తువులను భవితా కేంద్రంలోని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఉమా రాణి మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడంలో కార్యచరణ ఆధారిత అభ్యాసనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. విద్యార్థుల్లో ఆసక్తి, చురుకుదనం, ఆలోచనా సామర్థ్యం, సృజనాత్మకతను పెంపొందించేందుకు ఈ మెటీరియల్‌ను వినియోగించాలని భవితా కేంద్రం సిబ్బందికి సూచించారు. అందించిన ప్రతి వస్తువును విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా సద్వినియోగం చేయాలని తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల అభ్యసనానికి తోడ్పడే ఈ సేవా కార్యక్రమం పట్ల భవితా కేంద్రం సిబ్బంది, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు మండల విద్యాధికారి ఉమారాణి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోభవితా కేంద్రం సిబ్బంది ఆకాష్, నిఖిత, పాఠశాల సిబ్బంది నారాయణ, మండల ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య వేడుకలకు పటిష్ట భద్రత....

– మెదక్‌లో బాంబ్, డాగ్ స్క్వాడ్‌లతో విస్తృత తనిఖీలు....



**మెదక్, ఆగస్టు 14(అక్షరకలం):**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో మెదక్ జిల్లా పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శుక్రవారం మెదక్ పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్‌లతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మెదక్ బస్టాండ్, రైల్వే స్టేషన్, సినిమా థియేటర్లు, కలెక్టరేట్, కోర్టు ప్రాంగణంతో పాటు ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. బాంబ్ స్క్వాడ్ సిబ్బంది ప్రత్యేక పరికరాలతో అనుమానాస్పద వస్తువులు, బ్యాగులు, పరిసరాలను తనిఖీ చేశారు. డాగ్ స్క్వాడ్ సిబ్బంది శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్ సహాయంతో అనుమానాస్పద ప్రదేశాలను పరిశీలించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టిందని అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తనిఖీల్లో ఎస్సై విట్టల్, హెడ్ కానిస్టేబుళ్లు ఫస్సియొద్దీన్, రవీందర్, కానిస్టేబుళ్లు నర్సింలు, దుర్గ ప్రసాద్, రాజేష్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి...

– నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి....

**మెదక్, ఆగస్టు 14(అక్షరకలం):**

నర్సాపూర్ పట్టణంలోని స్థానిక శ్రీ సాయి కృష్ణా గార్డెన్స్‌లో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి గారి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 15న సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం ప్రాంతంలో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి గారు సుమారు మధ్యాహ్నం 2:00 గంటలకు సంగారెడ్డికి చేరుకోనున్నారని, అనంతరం మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 3:35 గంటల వరకు ప్రధాన బహిరంగ సభ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని, ముఖ్యంగా అర్హులైన పేద కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి గారు సంగారెడ్డిలో శ్రీకారం చుట్టనున్నారని ఆవుల రాజిరెడ్డి గారు తెలిపారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి గారి సంగారెడ్డి సభను విజయవంతం చేయాలని ఆవుల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రంగంపేటలో ఘనంగా హర్ ఘర్ తిరంగ యాత్ర....

– ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై మహమ్మద్ మొహీనుద్దీన్...

**కొల్చారం, ఆగస్టు14(అక్షర కలం):**

కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో శుక్రవారం తిరంగా యాత్ర భారతీయ జనతా పార్టీ కొల్చారం మండల





శాఖ అధ్యక్షులు ఘనపూర్ హరీశ్‌అధ్వర్యంలోజరిగింది .రంగంపేట గ్రామంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొల్చారం మండలం ఎస్సై మహమ్మద్ ముహీనుద్దీన్, రంగంపేట గ్రామ సర్పంచ్ అరిగి స్వర్ణలతవిజయ్ కుమార్ హాజరవ్వడం జరిగింది. భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగ యాత్ర సందర్భంగా జాతీయ జెండాలతో విద్యార్థిని విద్యార్థులతో కలిసి రంగంపేట జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నుండి రంగంపేట పురవీధులు నుంచీ ఘనంగా ర్యాలీని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ఉద్దేశించి మండల అధ్యక్షుల వారు మాట్లాడుతూ నేడు విద్యార్థులందరూ త్రివర్ణ పతాక చేతపట్టి రంగంపేట లో విజయవంతంగా ఈ ర్యాలీని జరుపుకోవడం ఎంతో సంతోషకరమైన విషయం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ చెప్పినట్టు మనం అందరం కులాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా అందరము ఒకటనే భావన ఈ తిరంగా యాత్ర వల్ల ఏర్పడుతుందని అలాగే మన స్వాతంత్ర సిద్ధించడం కోసం ప్రాణాల అర్పించిన మన నాయకులను స్వతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ ఈ యువత రాబోయే రోజుల్లో భారతదేశాన్ని వికసితభారతంగా ఏర్పాటుకు పోరాడాలని,మన యొక్క ఇంటి పైన కుటుంబ సభ్యులతో జాతీయ జెండాను ఎగురవేసి మన ఐక్యతను తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఈ ర్యాలీకి సహకరించిన విద్యార్థినీ విద్యార్థులకు టీచర్లకు ప్రెస్ రిపోర్టర్లకు, పోలీస్ బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా మండల కన్వీనర్ చిట్టుకుల గిరి , బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు గ్యాన్సింగ్ బీజేపీ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు యాదగిరి, మెదక్ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎంచర్ల శేఖర్ యాదవ్, బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్. బీజేపీ ఎస్టి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు శివలాల్ , మండల ప్రధాన కార్యదర్శి రవికాంత్ నేత, బీజేపీమండల ఎస్టి మోర్చ అధ్యక్షులు మలావత్ అంజి , బిజెపి మండల ఉపాధ్యక్షులు రవిగౌడ్, వెంకట్, చిన్న ఘనపూర్ శక్తి కేంద్రం ఇంచార్జ్ మల్లేశం, బీజేపీ రంగంపేట బూత్ అదక్షుల్లు, పోచందర్ సాయి, ఎనిగండ్ల బూత్ అధ్యక్షులు శ్రీశైలం, చిన్న ఘనపూర్ బూత్ అధ్యక్షులు మహేష్ ముదిరాజ్ , బీజేవైఎం నాయకుల ప్రవీణ్ యాదవ్ , నరేశ్, నాగరాజు అరుణ్, బీజేపీ గిరిజన మోర్చా నాయకులు గోపాల్, శంకర్. బీజేపీ నాయకులు కురుమ మానయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# సీఎం ప్రజా బహిరంగ సభను విజయవంతం చేయాలి -మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్

**అక్షర కలం, అందోలు:**



సంగారెడ్డిలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా బహిరంగ సభను కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఏ.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో డాక్టర్ చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేడు సంగారెడ్డిలో జరగనున్న సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లను, జన సమీకరణ గురించి నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని ఆయన నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లన్న పాటిల్, పవన్ రాథోడ్, మాజీ పట్టణ అధ్యక్షులు కందేం.నర్సింలు, మాజీ వైస్ ఛైర్మెన్ ఖాజాతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీచుపల్లి ఆంజనేయ స్వామి సన్నిధిలో పార్లమెంటు సభ్యురాలు డికె. అరుణమ్మ ప్రత్యేక పూజలు..

ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం ప్రారంభించి,



హోమం నిర్వహించిన ఎంపీ డీకే అరుణమ్మ

**గద్వాల్ అక్షర కలం ప్రతినిధి**

ఈ రోజు జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా బీచుపల్లి పుణ్యక్షేత్రంలో స్వామి వారిని మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె అరుణమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ..ఈ సందర్భంగా ఆలయ ఈవో పురేందర్ పూర్ణకుంభ స్వాగతం పలికి ఆంజనేయ స్వామి సన్నిధిలో ఉన్న కళ్యాణ మండపానికి శ్రీ వ్యాసరాయ కళ్యాణ మండపం గా నామకరణం చేసి పుణ్యవచనము, శాంతి హోమం, గణపతి పూజ, నవగ్రహాల పూజ నిర్వహించడం జరిగింది. వివాహాలు జరిగే వారికి సకల శుభాలు కలిగి శుభప్రదంగా ఉండాలని వసంతులన్నీ సమకూర్చి పున ప్రారంభించడం జరిగింది.

# మహిళ ఆరోగ్య రక్షణకు హరీష్ రావు ముందు చూపు

**ముందస్తు వైద్య పరీక్షలు ప్రాణానికి రక్ష అనే ఉద్దేశ్యం తో సిద్దిపేట లో ఉచిత క్యాన్సర్ స్క్రినింగ్ టెస్ట్ లు**

**సిద్దిపేట పట్టణం లో 1216 మంది మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు**

**మొదటి విడుత లో రెండు రోజుల్లో 360 మంది కి స్క్రినింగ్ టెస్ట్ లు అందులో 40మంది మహిళలకు నిర్ధారణ**

**రెండవ విడత లో 5రోజుల్లో 856 మంది మహిళలకు స్క్రినింగ్ టెస్ట్ లు**

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆధ్వర్యంలో మొత్తం 1216 మంది కి ఉచిత క్యాన్సర్ స్క్రినింగ్ టెస్ట్ లు.**

**త్వరలో మరిన్ని వార్డు ల్లో క్యాంపు లు**

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 14:**

ముందస్తు వైద్యపరీక్ష మీ ప్రాణానికి రక్ష ఒక్కరోజు సమయం జీవితాంతం ఆరోగ్యం క్యాన్సర్ అంటే భయపడాల్సిన అవసరం లేదు. కానీ ఆలస్యం చేయడమే ప్రమాదమని ఒక్కోసారి ప్రారంభ దశలో లక్షణాలు కనిపించవు. కానీ స్క్రీనింగ్ పరీక్షలో ఆ లక్షణాలు బయటపడతాయి 40 ఏళ్లు దాటిన ప్రతి మహిళ ప్రతి సంవత్సరం క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోవాలనె ఒక మంచి సంకల్పం తో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు హైదరాబాద్ లోని సింధు హాస్పిటల్ వారి సహకారం తో సిద్దిపేట మహిళల ఆరోగ్య రక్షణ కోరలు ఐదు రోజుల పాటు ఉచిత క్యాన్సర్ స్క్రినింగ్ టెస్ట్ లు నిర్వహించారు. మహిళల్లో గర్భాశయ,రొమ్ము క్యాన్సర్ లతో చాలామంది మహిళలు బాధపడుతున్నారని దురదృష్టవశాత్తు కొంతమంది చనిపోతున్నారని ఆలోచన తో.. మన తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 50 వేలకు పైగానే కొత్తగా క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. మనదేశంలో ప్రతి ఏటా క్యాన్సర్ కారణంగా 9 లక్షల మంది చనిపోతున్నారు మగవాళ్ళ కంటే క్యాన్సర్ బాధితుల సంఖ్య ఆడవాళ్లే ఎక్కువగా ఉన్నారు. అందుకే ఈ స్క్రీనింగ్ పరీక్షలు.దీనికి ప్రధాన కారణం లక్షణాలను నిర్లక్ష్యం చేయడమే మీరు ఎక్కడికో వెళ్లి స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోవాల్సిన అవసరం లేదనె ఉద్దేశ్యం తో హరీష్ రావు హైదరాబాద్ మహానగరంలోని కార్పొరేట్ ఆసుపత్రులను సిద్దిపేట ప్రజల దగ్గరకు మన సిద్దిపేటకు తీసుకొచ్చారు. ఇల్లాలి ఆనందమే ఇంటికి వెలుగు అనె ఆలోచన తో ఇంట్లో





ఆడవాళ్లకు ఏమైనా జరిగితే ఆ కుటుంబమే ఆగమవుతుందని .గతంలోకూడా కార్పొరేట్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించగా కొంతమందికి లక్షణాలు ఉన్నట్లుగా తేలాయి. అప్పటికప్పుడు వారు చికిత్స ప్రారంభించడంతో ప్రాణాలతో బయటపడ్డారు.ఆ మహిళల ప్రాణాలను రక్షించామనే తృప్తి హరీష్ రావు గారికి దక్కిందని అందుకే ఇంకా ఎక్కువ సంఖ్యలో మహిళలు హాజరైతే వారి ప్రాణాలకు ఇదొక భరోసాగా ఉంటుందని ఆలోచించారు.. ఈ స్క్రీనింగ్ పరీక్షలు ఇక్కడితో ఆగవు. నిరంతరంగా కొనసాగించేల చూస్తున్నారు. హరీష్ రావు దగ్గరికి చాలామంది బాధితులు వచ్చి సార్ మాకు క్యాన్సర్ ఉన్నట్లు తేలింది మమ్మల్ని ఆదుకోండి అంటూ వస్తున్నారు. చివరి స్టేజిలో వారు నా దగ్గరికి రావడం వల్ల ప్రయోజనం లేకుండా పోతున్నది. క్యాన్సర్ తో చనిపోయిన మహిళల ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించేటప్పుడు ఆ కుటుంబ సభ్యుల బాధ వర్ణనాతీతం. ఆ బాధ ఎవరికి రాకూడదని ఈ స్క్రీనింగ్ పరీక్షలు చేయిస్తున్నాను. మీరు హైదరాబాద్ వెళ్లి ఈ పరీక్షలు చేసుకోవాలంటే అత్యంత విలువైన ఈ పరీక్షల ఖర్చు వేలల్లో ఉంటుంది. రానుపోను ఖర్చులు వేరే ఆ వ్యయ ప్రయాసలు కూడా మీకు ఉండవద్దని ఆ కార్పొరేట్ ఆసుపత్రులనే సిద్దిపేట ప్రజల ఆరోగ్యం కంటే నాకు ఏది ఎక్కువ కాదు అనే ఒక మంచి ఆలోచన తో ఆరోగ్యం కంటే ఈ ప్రపంచంలో ఏది ఎక్కువ కాదు. ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యమే మహా ఆనందం ఆరోగ్యమే మహా సంతృప్తి ఆస్తులు ఉంటే వందేళ్లు బతకరు ఆరోగ్యం ఉంటేనే నిండు నూరేళ్లు బతుకుతారు. దృష్టి లో పెట్టుకొని సిద్దిపేట ప్రజల చెంతకే క్యాన్సర్ టెస్ట్ లు చేపించాలని సింధూ హాస్పిటల్ వారి సహకారం తో ప్రతి వార్డ్ లలో ఏర్పాటు చేయడం జరిగింది. సిద్దిపేట పట్టణం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు చొరవ తో 1216మంది మహిళలకు ఉచితంగా క్యాన్సర్ స్క్రినింగ్ టెస్ట్ లు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రెండు విడుతల్లో ఈ కార్యక్రమం నిర్వహించగా వార్డ్ ల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. హైదరాబాద్ సింధు హాస్పిటల్ వారి సౌజన్యం తో ఏర్పాటు చేసిన ఈ క్యాంప్ విపంచి లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు పాల్గొని క్యాంపు ను ప్రారంబించారు. మొదటి విడుతగా మూడు వార్డ్ లు కలిపి 360 మంది మహిళలకు స్క్రినింగ్ టెస్ట్ నిర్వహించారు. వారం తరువాత వాటి ఫలితాలు రాగ అందులో 40మందికి అనుమాస్పదంగా రిపోర్ట్ రావడం జరిగింది. అందులు సంబందించి హైదరాబాద్ లో సింధు హాస్పిటల్ వారు ఉచితంగా ఇతర పరీక్షలు నిర్వహించి ట్రీట్మెంట్ ఇవ్వన్నారు. అదేవిదంగా రెండవ విడుత గా ఐదు రోజుల పాటు పట్టణం లో పలు వార్డ్ ల్లో స్క్రినింగ్ టెస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగింది.. 10 తేదీ నుండి 14 తేదీ వరకు జరిగిన ఈ స్క్రినింగ్ టెస్ట్ లలో 856 మంది మహిళలకు నిర్వహించారు. మరో వారం రోజుల్లో ఫలితాలు రానున్నాయ్ మొత్తం సిద్దిపేట పట్టణం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు చొరవ తో 1216 మంది ఉచితంగా క్యాన్సర్ టెస్ట్ లు నిర్వహించారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955